సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల రైడెన్స్ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్ కరెంట్ అఫైర్స్ నమూనా ప్రశ్నాపత్రాలు విద్యా ఉద్యోగ సమాచారం 'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 17 | సంచిక 245
శనివారం | 3 అగష్టు 2024 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం శుద్ధ పాడ్యమి రా.3.48, పునర్వసు తె.4.57, వర్జ్యం సా.4.40 నుంచి 6.18 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.22 వరకు

## సిట్ విచారణకు
# సుప్రీం నో



- ఎలక్టోరల్ బాండ్లపై • జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం • క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపిస్తూ పిటిషన్లపై సుప్రీం క్లారిటీ • ఈ దశలో జోక్యం చేసుకోవడం తొందరపాటు అవుతుంది • చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోవచ్చనేది ఆలోచించాలి : సుప్రీం

6లో

*ఎలక్టోరల్ బాండ్ల విక్రయాలపై ప్రత్యేకంగా సిట్ వేసి విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరికి ఎంత లబ్ధి చేకూరింది అన్నది తేల్చాలని, అందుకోసం రిటైర్డ్ జస్టిస్‌తో కమిటీ వేసి విచారణ జరిపించాలని పిటిషన్‌లు వేశారు.*




2లో

## రైతులకు ఇక
# పగలు కరెంట్

- రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందాలి • నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుతో పాటు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలి • సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి • విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

*రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు.*

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- పశ్చిమాసియాలో అనిశ్చితి • అంతర్జాతీయ పరిణామాలతో కుదుపులకు గురైన మార్కెట్లు • నష్టాల బాటలో సెన్సెక్స్, నిఫ్టీ

## పశ్చిమ కనుమలన్నీ సున్నిత ప్రాంతాలే



6లో

- ఆరు రాష్ట్రాల్లో ఆవరించి ఉన్న పశ్చిమ కనుమలు • వయనాడ్ విషాదం వేళ కేంద్రం కీలక చర్యలు • ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రం

## వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం



6లో

- బాధితులకు రాహుల్ గాంధీ హామీ • ఘటనను పార్లమెంట్లో లేవనెత్తుతా • భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతా • పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రానికి రాహుల్ డిమాండ్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహిళా-శిశు సంక్షేమ శాఖపై
# సీఎం సమీక్ష

ఏడాదిలో ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచన



3లో

## సంపద సృష్టి కేంద్రంగా
# అమరావతి



- గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి • సీఆర్డీయే పరిధి పునరుద్ధరణ • రాజధానిపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

వివరాలు-2లో

## ఎస్సీ వర్గీకరణకు
# రేవంత్ సై

**మరి ఏపీ సీఎం బాబు పరిస్థితి ఏంటి?**

- సుప్రీం తీర్పుపై ఆచితూచి స్పందిస్తున్న ఏపీ ప్రభుత్వం • సమైక్య ఆంధ్రాలో తొలుత వర్గీకరణ ఆరంభించింది సీఎం చంద్రబాబే

*ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కీలకమైన తీర్పును వెలువరించింది. ఎస్సీ రిజర్వేషన్ కోటాలో ఉప కులాలకు సబ్ కోటా కేటాయించుకునేందుకు రాష్ట్రాలకు అధికారం కల్పించింది.*



3లో

## జేపీ వెంచర్స్‌కు
# సుప్రీంలో చుక్కెదురు

- 18 కోట్ల ఫైన్ నుంచి విముక్తి కల్పించాలన్న విజ్ఞప్తికి నో • అదనపు అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు • జిల్లాలలో అధ్యయానికి మరింత సమయం కావాలని కోరిన కేంద్ర కమిటీ

*ఇసుక అక్రమ తవ్వకాలు జరిపిన జేపీ వెంచర్స్కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన 18 కోట్ల జరిమానా నుంచి విముక్తి కల్పించాలని జేపీ సంస్థ చేసిన విజ్ఞప్తిని సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంలో విచారణ ఆగస్టు 31కి వాయిదా వేశారు.*




6లో

## అంతా ఇంతే!



ఆయన విదేశాలకు వెళ్లిపోతాడేమో సార్

## అబ్బే అరెస్టు చేయలేదు..



3లో

- ఆయన ఇంకా దొరకలేదు • వంశీ ఆచూకీ కోసం గాలిస్తున్నాం • అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను అరెస్ట్ చేశాం • వంశీ అరెస్ట్ వార్తలపై పోలీసుల క్లారిటీ

## మోహన్...నేనున్నా...



- ఏం అధైర్య పడొద్దు • ఆరోగ్య పరంగా నేను చూసుకుంటా • పిల్లల చదువు భవిష్యత్‌కి నాది భరోసా • 16వ డివిజన్ టీడీపీ నాయకుడు మురళీమోహన్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ

వివరాలు-2లో

# అమరావతిలో నిలిచిపోయిన నిర్మాణాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని అమరావతి మళ్లీ పట్టాలెక్కుతోంది. రాజధాని అమరావతిలో అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాల సామర్థ్యాన్ని అధ్యయనం చేసేందుకు ఐఐటీ నిపుణులు ఏపీకి వచ్చారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు హయాంలో అమరావతిలో నిర్మాణ పనులు చురుకుగా సాగాయి. అపై 2019 ఎన్నికల్లో నెగ్గి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయంతో అమరావతిలో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. కొన్ని శంకుస్థాపన జరిగినా, అక్కడే పనులు నిలిచిపోయాయి. ఏపీలో మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం రావడంతో అమరావతి నిర్మాణాలపై ఫోకస్ చేసింది. వాటిని పరిశీలించేందుకు కూటమి ప్రభుత్వం ఐఐటీ ఇంజినీర్లతో అధ్యయనం చేపిస్తోంది. చంద్రబాబు గత ప్రభుత్వంలో ప్రారంభమై 2019 నుంచి మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఐఐటి నిపుణులు అమరావతికి వచ్చారు. మధ్యలోనే నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత, ఇతర టెక్నికల్ విషయాలను ఐఐటి ఇంజినీర్లు పరిశీలించి రిపోర్ట్ సమర్పించనున్నారు. హైకోర్టును, సెక్రటేరియట్, హెచ్ వోడి కార్యాలయాల టవర్లను ఐకానిక్ కట్టడాలుగా నిర్మించేలా నాటి టీడీపీ సర్కార్ పనులు మొదలు పెట్టింది. అయితే కొన్ని నిర్మాణాలు మధ్యలో ఉండగా, కొన్ని పునాదుల దశలోనే ఆగిపోయాయి. నిర్మాణాలు నిలిచిపోయిన అమరావతి కట్టడాల సామర్థ్యాన్ని పరిశీలించే బాధ్యతను ఏపీ ప్రభుత్వం ఐఐటీ మద్రాస్ కు అప్పగించింది. ఇక మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నాణ్యతను, ఐఏఎస్ అధికారుల నివాసాలు అంచనా వేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఐఐటీకి అప్పగించింది. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ మద్రాస్ ల నుంచి ఇద్దరేసి ఇంజినీర్ల బృందాలు శుక్రవారం (ఆగస్టు 2న) అమరావతికి వచ్చాయి. నేటి నుంచి ఐఐటీ టీమ్స్ 2 రోజులపాటు అమరావతిలో పర్యటిస్తాయి. గతంలో చేపట్టి, మధ్యలోనే నిలిచిన ఆయా కట్టడాలను పరిశీలించి, వాటి సామర్థ్యం, నాణ్యతపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నాయి.

# రైతులకు ఇక పగలు కరెంట్

**● రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందాలి ● నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుతో పాటు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలి ● సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి ● విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, లోటును భర్తీ చేసేందుకు ఇతర గ్రిడ్ల నుండి కొనుగోలు చేస్తున్నవిద్యుత్ కు అవుతున్న వ్యయం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వీ రాజమౌళి, ఏపీ జెన్.కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జెఎండీకీర్తి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపిఎంజి ప్రతినిధి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మోహన్...నేనున్నా...

**● ఏం అధైర్య పడొద్దు ● ఆరోగ్య పరంగా నేను చూసుకుంటా ● పిల్లల చదువు భవిష్యత్‌కి నాది భరోసా ● 16వ డివిజన్ టీడీపీ నాయకుడు మురళీమోహన్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు నగరం 16వ డివిజన్ టీడీపీ సీనియర్ నాయకుడు మురళీమోహన్ గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ...శుక్రవారం ఉదయం మురళీమోహన్ నివాసానికి వెళ్లారు. ఏం మోహన్ ఎలా ఉన్నావ్...ఆరోగ్యం ఎలా ఉంది...ఏం అధైర్య పడొద్దు...నేనున్నా...చూసుకుంటా...నీకు ఆరోగ్యపరంగా ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని...ఆ కార్యకర్తకి నారాయణ కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. ఈ నేపథ్యంలో...వారి కుటుంబ దీన పరిస్థితిని చూసిన మంత్రి చలించిపోయారు. మీ ఇద్దరి ఆడ పిల్లల చదువు భవిష్యత్తు నాది భరోసా అంటూ...ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పిస్తానని మురళీమోహన్కి హామీ ఇచ్చారు. దీంతో...మురళీమోహన్ కుటుంబం మంత్రి నారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని...ఏ కష్టమొచ్చినా తనను వచ్చి నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు.

ఈ కార్యక్రమంత మంత్రి వెంట... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థ జీఎం విజయభాస్కర్రెడ్డి, 16వ డివిజన్ క్లస్టర్ ఇన్చార్జి అజయ్, డివిజన్ అధ్యక్షుడు సాయి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో జగన్ ఇంటి వద్ద గందరగోళం

**● వైసీపీ కార్యకర్తలకు చేదు అనుభవం ● అందరినీ బైటకు గెంటేసిన భద్రతా సిబ్బంది ● ఎవ్వరినీ కలవకుండానే జగన్ బెంగళూరు పయనం**

తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసం వద్ద గందరగోళం నెలకొంది. ఆయన కార్యకర్తలను కలుస్తున్నారని తెలియడంతో వివిధ జిల్లాల నుంచి రెండు, మూడు వందల మంది కార్యకర్తలు శుక్రవారం ఉదయం ఆయన ఇంటి వద్దకు వచ్చారు. అంతకు ముందు రెండు రోజుల పాటు కార్యకర్తలను కలిశారు. దీంతో శుక్రవారం కూడా కలుస్తారని వివిధ ప్రాంతాల నుంచి విజ్ఞప్తులు చెప్పుకునేందుకు కార్యకర్తలు వచ్చారు. అయితే జగన్ బెంగళూరు వెళ్తున్నారని శుక్రవారం కార్యకర్తల్ని కలిసే ప్రోగ్రాం లేదని చెప్పి అందర్ని పంపేశారు. ముందుగా ఓ గంట సేపు కార్యకర్తలను కలుస్తారని చెప్పి కార్యకర్తల్ని ఇంటి లోపలికి అనుమతించారు. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లను జగన్ వ్యక్తిగత బద్రతా సిబ్బంది డిపాజిట్ చేసుకున్నారు.

అయితే విశాఖకు చెందిన పార్టీ నేతలతో జగన్ సమావేశం పూర్తయిన తర్వాత ఆయన బెంగళూరు వెళ్లేందుకు సిద్ధం కావడంతో కార్యకర్తల్ని కలిసేందుకు సమయం లభించలేదు. దీంతో ఇవాళ కార్యకర్తల్ని జగన్ కలవడం లేదని.. వచ్చిన వారందర్నీ వెనక్కి పంపేయాలని ఆదేశాలిచ్చారు. సెక్యూరిటీ సిబ్బంది అదే మాట చెప్పి.. కార్యకర్తల్ని ఇంటి బయటకు ప్రయత్నం చేశారు. అయితే జగన్ ను కలిసి బాధలు చెప్పుకునేందుకు చాలా దూరం నుంచి వచ్చామని అవకాశం ఇవ్వాలని వారిలో కొంత మంది పట్టుబట్టారు. సెక్యూరిటీ సిబ్బంది బలవంతంగా వారిని బయటకు పంపేశారు. వారి ఫోన్లను.. రోడ్డు మీద వేశారు. దీంతో కార్యకర్తలు అసంతృప్తికి గురయ్యారు.

కొంత మంది కార్యకర్తలు జగన్ ఇంటి ముందే తమ అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. సీఎంగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ప్రకటించారు కానీ నిర్వహించలేదు. ఆయనను కలిసేందుకు ఎమ్మెల్యేలకూ అవకాశం దొరకలేదన్న విమర్శలు వచ్చేవి. ఓడిపోయిన తర్వాత ప్రజాదర్బార్ నిర్వహించి కార్యకర్తలకు ధైర్యం చెప్పాలనుకున్నారు. అయితే ఆయన బెంగళూరులో ఎక్కువగా ఉంటున్నారు. తాజాగా పాస్ పోర్టు రెన్యూవల్ కోసం మరోసారి విజయవాడ రావడంతో రెండు రోజుల పాటు కార్యకర్తలను కలిశారు. మళ్లీ వెంటనే ఆయన బెంగళూరుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.



శుక్రవారం కార్యకర్తలను కలిసేందుకు షెడ్యూల్ లేకపోయినా కొంత మంది తరలి రావడం వల్లనే సమస్య వచ్చిందని వైసీపీ వర్గాలు చెబుతన్నాయి . ముందుగానే ఈ రోజు జగన్ ఎవర్నీ కలవరని సందేశం ఇచ్చినట్లయితే గందరగోళం ఏర్పడి ఉండేది కాదని చెబుతున్నారు. గతంలో తాడేపల్లిలో వైసీపీ ఆఫీస్ ఉండేది. ఓడిపోయిన తర్వాత ఆఫీసును మూసేసి.. గతంలో క్యాంప్ ఆఫీసుగా వినియోగించుకున్న తన ఇంటినే పార్టీ ఆఫీసుగా మార్చారు.

# తిరుమల శ్రీవారికి కాసుల వర్షం

**● జులైలో భారీగా హుండీ ఆదాయం ● భక్తులకు కోటి 4 లక్షల లడ్డూలను విక్రయం ● మొదటి 6 నెలల్లో రూ. 670 కోట్లకు చేరిన ఆదాయం**

తిరుమల : తిరుమలేశుడి ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. ఈ ఏడాది మొదటి 6 నెలల్లో రూ. 670 కోట్లకు చేరిన తిరుమల వెంకన్న ఆదాయం జూలై నెలలో మరో రూ 125.35 కోట్లు జమైంది. ఈ మధ్యకాలంలో ఘననీయంగా పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్టుగానే హుండీ ఆదాయం కూడా రికార్డులు బద్దలు కొడుతోంది. వెంకన్నకు కానుకలు సమర్పించే భక్తకోటి తిరుమలేశుడి ఆస్తుల విలువను కూడా అమాంతంగా పెంచుతోంది. వెలకట్టలేని బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం కాగా ఈ ఏడాది మొదటి 6 నెలల హుండీ ఆదాయం రూ. 670.21 కోట్లుగా శ్రీవారి ఖాతాకు జమైంది. జనవరిలో రూ 116.46 కోట్లు, ఫిబ్రవరిలో రూ 111.71 కోట్లు, మార్చి నెలలో రూ 118.49 కోట్లు, ఏప్రిల్ నెలలో రూ 101. 63 కోట్లు, మే నెలలో రూ 108.28 కోట్లు, జూన్ నెలలో రూ 113.64 కోట్లు హుండీ కానుకలుగా శ్రీవారి ఆదాయం ఖాతాకు చేరింది. ఇక జులై మాసంలో శ్రీవారికి మరో రూ.125.35 కోట్ల హుండీ ఆదాయం దక్కింది. ఈ ఏడాది ముగిసిన ఏడు మాసాల్లో అత్యధిక హుండీ ఆదాయం జులై మాసంలోనే లభించడం విశేషం. 2022 మార్చి నెల నుంచి వరుసగా గత 29 మాసాలుగా శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్లకు పైగానే ఉంటోంది. కొన్ని మాసాల్లో రూ.125 కోట్లకు పైగా హుండీ ఆదాయం వచ్చింది. ఇప్పుడు జులై మాసంలోనూ హుండీ ఆదాయం రూ.125 కోట్లకు పైగా వచ్చింది.

**2024లో నెల వారీగా హుండీ ఆదాయం వివరాలు..**

జనవరి రూ. 116.46 కోట్లు
ఫిబ్రవరి రూ 111.71 కోట్లు
మార్చి రూ 118.49 కోట్లు
ఏప్రిల్ రూ 101. 63 కోట్లు
మే రూ 108.28 కోట్లు
జూన్ రూ 113.64 కోట్లు
జులై రూ.125.35 కోట్లు

గత జూలై నెలలో శ్రీవారిని 22.13 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. కోటి 4 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది టిటిడి. 24.04 లక్షల మంది భక్తులు జులై మాసంలో అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు టీటీడీ వెల్లడించింది. 8.67 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. తిరుమల అన్నమయ్య భవన్ లో డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని నిర్వహించిన టిటిడి ఇఓ శ్యామలరావు జూలై నెల వివరాలను ప్రకటించారు. తమిళనాడులోని తిరుత్తణిలో టీటీడీ భూమి అన్యాక్రాంతంపై చర్యలు తీసుకుంటామన్నారు శ్యామలరావు. అన్నప్రసాదంలో భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్నప్రసాదంలో యంత్రాలను త్వరలోనే మార్చుతున్నట్లు ప్రకటించిన ఈఓ శ్యామల రావు.. తిరుమలలో అత్యున్నత ప్రమాణాలతో ల్యాబ్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దళారీలను అరికట్టడంలో భాగంగా పదే పదే టిక్కెట్లు పొందుతున్న 40వేల మంది ఐడిలను బ్లాక్ చేశామన్నారు. తిరుమలలోని హోటల్ నిర్వాహకులకు నిపుణుల చేత ట్రైనింగ్ ఇప్పిస్తామని తెలిపారు. అలాగే లడ్డూ తదితర ప్రసాదాల తయారీకి నాణ్యమైన నెయ్యిని వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు నాణ్యమైన నెయ్యిని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు టీటీడీ ఈవో శ్యామలరావు.



# ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ రూపకల్పనపై ఏపీ సర్కార్ కసరత్తు

**● వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయం ● ఆ అధ్యయనం కోసం నాలుగు టీంల ఏర్పాటు**





అమరావతి బ్యూరో ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పాలసీ రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు టీంలను ఏర్పాటు చేస్తున్నాట్లు ఆదేశాలు జారీ చేసింది. ఒక్కో టీంలో ముగ్గురు చొప్పన అధికారులను ఎంపిక చేసింది. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఇక, ఆ రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ నాలుగు టీమ్స్ అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్, డీ- ఎడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాల పైనా ఈ బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారించనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న బృందాలు.. ఈ నెల 12వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి కొత్త ఎక్సైజ్ విధానాన్ని సిద్ధం చేసేలా ఏపీ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తుంది. అక్టోబర్ నెల నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకురానుంది. కాగా గత ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ విధానాన్ని తీసుకొచ్చింది. ఇష్టమొచ్చిన బ్రాండ్లను విక్రయించింది. పాత మద్యం బ్రాండ్లను నిలిపివేశారు. డిజిటల్ చెల్లింపులు చేయలేదు. దీంతో జగన్ తీసుకొచ్చిన మద్యం పాలసీ విధానంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుత్తాయి. అటు ప్రతిపక్ష నాయకులు సైతం చాలా నిరసనలు వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే కొత్త మద్యం పాలసీని తీసుకొస్తామని కూటమి నేతలు ఎన్నికల సమయంలో ప్రచారం చేశారు. ప్రస్తుతం సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ పాలన సాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 2014-19 నాటి పాత బ్రాండ్లనే మళ్లీ తీసుకొచ్చింది. మద్యం విధానంలో కొత్త పాలసీని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా పాలసీ రూపకల్పనకు 4 కమిటీలను ఏర్పాటు చేసింది.

## అమరావతి రైతుల కౌలు
# మరో ఐదేళ్లు పెంపు



అమరావతి: ఏపీ అమరావతి రాజధాని రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. కౌలు డబ్బులు మరో ఐదేళ్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏపీ రాజధానికి రైతులు 30 వేల ఎకరాల వరకూ భూమిలిచ్చిన విషయం తెలిసిందే. అయితే రైతుల నుంచి తీసుకున్న ప్రతి ఎకరానికి 10 ఏళ్ల పాటు ప్రభుత్వం వార్షిక కౌలు చెల్లించాలని చంద్రబాబు ప్రభుత్వం, సీఆర్డీఏ నిర్ణయించింది. ఈ మేరకు చంద్రబాబు హయాంలో ఐదేళ్ల పాటు రైతులకు కౌలు చెల్లించారు. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం సైతం వారికి కౌలు చెల్లించింది. కౌలు చెల్లింపు పదేళ్ల గడువు ముగియకావడంతో తాజాగా కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మరో ఐదేళ్ల పాటు రైతులకు కౌలు చెల్లించాలని నిర్ణయించింది. ప్రతి ఏడాది ఎంతో చెల్లిస్తుందో అంతే మొత్తాన్ని మరో ఐదు సంవత్సరాల పాటు రైతులకు కౌలు అందజేయాలని అధికారులను ఆదేశించింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ ప్రకటన చేశారు. రాజధానికి భూమిలిచ్చిన రైతులకు కౌలు మరో ఐదేళ్ల పాటు అందజేస్తామని స్పష్టం చేశారు.

## ఒక్కరోజులో 97 శాతం
# పింఛన్ల పంపిణీతో సంతృప్తి



అమరావతి: ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ సంతృప్తిని ఇచ్చిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. 1వ తేదీనే ఇంటి వద్ద రూ. 2737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పింఛన్ల పంపిణీ ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. పెరిగిన పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే.. ప్రభుత్వంలో భాగమని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు ఏ మంచి చెయ్యాలన్నా వారే కీలకమన్నారు. అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు అందజేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.... అనేక సమస్యలు ఉన్నా రూ. 5300 కోట్లు విడుదల చేసి వారికి దక్కాల్సిన జీతం 1తేదీనే చెల్లించామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు వారి సంక్షేమం చూసే, గౌరవం ఇచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. కలిసి కష్టపడదామన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు అందరూ ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ఒక్క రోజులోనే దాదాపుగా పూర్తి చేసి వైసీపీకి నోట మాట లేకుండా చేసింది ఏపీ ప్రభుత్వం. సచివాలయ ఉద్యోగులు రెండో నెలలో కూడా పింఛన్ల పంపిణీని సమర్థంగా చేపట్టి సామాజిక పెన్షన్‌దారుల మన్ననలు పొందారు. మొదటి రోజు 98 శాతం పూర్తి చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 64 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.2737 కోట్లు అందించారు. వలంటీర్లు పంపిణీ చేస్తే తప్ప ఈ పంపిణీ సజావుగా సాగదన్న వైసీపీ ప్రభుత్వ వ్యాఖ్యల్లో వాస్తవం లేదని సచివాలయ ఉద్యోగులు నిరూపించారు. పింఛన్ల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. గురువారం ఉదయం నుంచి ఇంటింటికి వెళ్లి అందించేలా సీఎం చంద్రబాబు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైందన్నారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

# మల్లన్న ఆలయంలో అపచారం

**● తప్పతాగి విధులకు హాజరైన ఉద్యోగి ● పవిత్రతను మంట కలుపుతున్నారంటూ భక్తుల నిరసన ● సదరు ఉద్యోగికి దేహశుద్ధి చేపిన భక్త గణం ● పదే పదే ఉద్యోగులు ప్రవర్తనా నియామావళి ఉల్లంఘనలు**



శ్రీశైలం... హిందూధర్మంలో పవిత్ర క్షేత్రాలకు, పూజలకు ప్రవిత్ర స్థానం ఉంది. పవిత్ర పుణ్యక్షేత్రాల వద్ద, ఆలయాల వద్ద మద్యం తాగడం, సిగరెట్ తాగడం పవిత్రతకు భంగంగా భావిస్తారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే అపచారంగా భావిస్తారు. కనుకనే ఆధ్యాత్మిక క్షేత్ర దర్శనం చేసే భక్తులకు కొన్ని నియమ నిబంధనలను ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆలయం వద్ద విధులను నిర్వహించే సిబ్బంది కూడా వాటిని పాటించాలి. అయితే కొంతమంది మాత్రం పుణ్య క్షేత్రంలో కూడా చెయ్యకూడని పనులు చేస్తూ ఆ క్షేత్రానికి ఉన్న పవిత్రతను మంట కలుపుతున్నారు. తాజాగా ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం ఆలయంలో అపచారం జరిగింది. మందు, మాంసాహారం నిషేధం అని తెలిసినా మల్లన్న ఆలయంలో మందు తాగి ఓ ఉద్యోగి విధులకు హాజరయ్యాడు. దీంతో భక్తులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. గురువారం ఉదయం రాత్ర 9 గంటలకు మల్లన్న దర్శనం కోసం భక్తులు క్యూ కంపార్ట్మెంట్ లో ఎదురు చూస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో భక్తులు ఆలయ క్యూ లైన్ దగ్గర బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని భక్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. దీంతో భక్తులు అధికారిని ఉద్యోగి మద్యం తాగి వస్తే ఏమి చేస్తున్నారంటూ నిలదీశారు. ఆలయ పవిత్రతను పోగొడుతున్నారు అంటూ మండి పడ్డారు. ఈ ఘటనపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాదు మద్యం తాగి విధులకు వస్తున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలంటూ ఈ రోజు ఆలయ ఈవో పెద్దిరాజుకు ఫిర్యాదు చేశారు.

# సమాజానికి సేవలందించేందుకే ప్రాంప్ట్

**మేధావులను గుర్తిస్తాం-సమాజానికి పరిచయం చేస్తాం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమాజానికి సేవలు అందించేందుకే ప్రొంట్ సంస్థను ప్రారంభించినట్లు ఆ సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు భాను ప్రకాష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదులోని మంజీర ట్రినిటీ హాల్ లో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసియల్స్ అండ్ మేనేజ్ మెంట్ ప్రొఫెషనల్స్, ప్రాంప్ట్ కోర్ కమిటీ సభ్యులు ప్రాంప్ట్ తరవున 2024 సంవత్సరవు ఏమినెంట్ ప్రొఫెషనలిస్ట్ అవార్డు లనుపబ్లిక్ రిలేషన్స్, జర్నలిజం మార్కెటింగ్, మీడియామొదలగు రంగాలలో నిష్ణాతులయిన వారికి అందజేయాలని మీటింగ్ లో నిర్ణయించారు. ఈ మీటింగ్ కు వైజాగ్ నుండి ప్రభాకరరావు, ప్రాంప్ట్ అధ్యక్షులు పి యన్ భాను ప్రకాష్, ప్రాంప్ట్ సలహాదారుడు కే ఎం కే రావు, కోశాధికారి చంద్రమోహన్, సభ్యులు నీరజ, షేక్ షాజహాన్, యు ఎస్ ఎన్ మూర్తి, బాల భాస్కర్, సయ్యద్ భాష, ఉదయభాస్కర్, రవి అనుపాల ప్రకాష్ రావు, కెఎంకే రావు, యూఎస్ఎన్ మూర్తి, జి బాలకృష్ణ, టి ఎస్ ఎన్ మూర్తి, ఏ వెంకటరావు, ఏం సత్యనారాయణ, ఎం సత్యనారాయణ, ఏ వెంకటరావు, టి ఎస్ ఎన్ మూర్తి, జి బాలకృష్ణ, ఎం బ్రహ్మచారి, రాకేష్, రవికాంత్, పాపరాజు, నీలకంటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# రాజధాని పరిధిలోకి మరో రెండు ప్రాంతాలు

## చంద్రబాబు సంచలన నిర్ణయం

అమరావతి : రాజధాని పరిధిలోకి బాపట్ల, పల్నాడు ప్రాంతాలను తీసుకొస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఏపీ రాజధాని అమరావతిని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. విజయవాడ, గుంటూరును కలుపుతూ రాజధాని మ్యాప్ను రూపొందించారు. ఈ మేరకు కొంత అభివృద్ధి చేశారు. అయితే జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలను విభజించింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లాను కూడా విభజన చేశారు. అయితే బాపట్ల, పల్నాడును జిల్లా కేంద్రాలుగా చేస్తూ విడివిడిగా రెండు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. ఇప్పుడు జిల్లా హెడ్ క్వార్టర్లు బాపట్ల, పల్నాడును రాజధాని పరిధిలోకి తీసుకు వస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాజధాని ప్రాంతం ఏరియా మరింత పెరగనుంది.

## పింగళి వెంకయ్య స్ఫూర్తి భారత జాతి మరువదు

**గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మన దేశానికి ఒక జండా ఉండాలని భావించి జాతీయ పతాకాన్ని రూపొందించిన జాతీయ పతాకం రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య గారి స్ఫూర్తిని భారత జాతి ఎప్పటికీ మరువదు.

నేడు ఆ మహనీయుని జయంతి సందర్భంగా శ్రీ పింగళి వెంకయ్య గారికి ఘనంగా అంజలి ఘటిస్తున్నాను. మన జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ప్రతి సారి శ్రీ పింగళి వెంకయ్య గారి స్ఫూర్తిని స్మరించుకుంటాను.

## మహిళా-శిశు సంక్షేమ శాఖపై

# సీఎం సమీక్ష

**ఏడాదిలో ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచన**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని...అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రేడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు.

**అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయల కల్పన....** కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని...వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

### ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ సంతృప్తిని ఇచ్చింది : సీఎం నారా చంద్రబాబు నాయుడు

ఒకటవ తేదీనే ఇంటి వద్ద రూ. 2737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పింఛన్ల పంపిణీ ఎంతో సంతృప్తినిచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించాం. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్దిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత. పెరిగిన పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలువుతున్నాం.అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే...ప్రభుత్వంలో భాగం. ప్రజలకు ఏ మంచి చెయ్యాలన్నా వారే కీలకమన్నారు. . అలాంటి వర్గానికి కూడా ఒకటవ తేదీనే జీతాలు అందజేశామన్నరారు. . రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.... అనేక సమస్యలు ఉన్నా రూ. 5300 కోట్లు విడుదల చేసి వారికి దక్కాల్సిన జీతం 1తేదీనే చెల్లించాం. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు వారి సంక్షేమం చూసే, గౌరవం ఇచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. కలిసి కష్టపడదాం... రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం అని పిలుపునిచ్చారు.

## రైతులకు తక్షణమే రాయితీపై

# బిందు సేద్యం అందించాలి

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రైతులకు తక్షణమే రాయితీపై బిందు సేద్యం అందించాలి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో రాయితీపై బిందు సేద్యం అమలు పై శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్ల బకాయిలు పెట్టిందని, -జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యం చేశాడని మండి పడ్డారు. దేశంలో ముందున్న రాష్ట్రాన్ని దేశంలోనే చివరి స్థానంలోకి జగన్ ప్రభుత్వం తీసుకెళ్లిందని, కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అందించే బిందు సేద్యం ఫండ్ కూడా జగన్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని ఆరోపించారు. రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వం తీవ్ర కక్ష పూరిత ధోరణి అవలంభించిందని,ఎన్డీయే ప్రభుత్వం రైతులకు, రైతు శ్రేయస్సు కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

## ఎంవీవీ సత్యనారాయణ ఫ్యామిలీ

# కిడ్నాప్ కేసులో రీ ఇన్వెస్టిగేషన్

- విశాఖ పోలీసుల కీలక నిర్ణయం
- పత్యేకంగా సీనియర్ అధికారి నియామకం



విశాఖపట్నం : విశాఖ ఎంపీగా ఉన్న సమయంలో ఎంవీవీ సత్యనారా యణ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో పోలీసులు రీ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. ఈ కేసులో పూర్తి స్థాయిలో నిజా లు బయటకు రాలేదని భావిస్తున్న పోలీసులు సీనియర్ అధికారికి రీ ఇన్వెస్టిగేషన్ బాధ్యతలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం రాజ కీయంగానూ కలకలం రేపుతోంది. 2023 జూన్ 15వ తేదీన విశాఖ ఎంపీగా ఉన్న ఎంవీవీ సత్యనారాయణ తన కుటుంబం కిడ్నాప్కు గురైం దని.. సొంత ఇంటిలోనే కిడ్నాపర్లు బంధించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో ఆయన హైదరా బాద్లో ఉన్నారు. ఎంవీవీ సత్యనారాయణ భార్య జ్యోతి, కుమారుడు చందుతో పాటు వాళ్ల ఫ్యామిలీకి సన్నిహితుడు, ఆడిటర్, వైఎస్ఆర్ సీపీ నేత అయిన గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవీ)ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఎంవీవీ సత్యనారాయణ కుమారుని నివాసం లోనే ఈ కిడ్నాప్ జరిగింది. విషయం పోలీసులకు తెలిసినట్లుగా కిడ్నాపర్లు గుర్తించడంతో వారిని తీసుకుని కారులో పరారయ్యేందుకు ప్రయత్నించారు. ఫిర్యాదు అందిన వెంటనే ముగ్గురు డీసీపీలతో 15 బృందాలుగా గాలించడంతో ఎనిమిది గంటలలో పోలీసులు కేసును ఛేధించారు. కిడ్నాపర్ల దగ్గరే ఉన్న ఎంవీవీ స్నేహితుడు గన్నమనేని వెంకటేశ్వరరావు ఫోన్ ట్రాక్ చేయయంతో పద్మనాభం వైపు వెళు తున్నట్టు తెలుసుకున్నారు. పోలీసులు ఆ వైపుగా ఛేజింగ్ చేసి ఎంపీ కుటుంబ సభ్యులను రక్షించారు. ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ కేవలం డబ్బు కోసమే ఈ వ్యవహారం నడిచిందని తనకు ఎవరూ శత్రువులు లేరని తెలిపారు. కిడ్నాపర్లలో ప్రధాన నిందితుడిని హేమంత్గా పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. రౌడీ షీటర్ అయిన హేమంత్ పై 2 కిడ్నాప్, ఓ మర్డర్ కేసు పెండింగ్లో ఉన్నాయి. హేమంత్ ఈ కిడ్నాప్ ద్వారా రూ.50 కోట్లు డిమాండ్ చేశారని పోలీసులు చెప్పారు. ఇప్పటికీ హేమంత్ జైల్లోనే ఉన్నారు. అయితే పోలీసులు నిజం చెప్పడం లేదని.. ఈ కిడ్నాప్ ఘటన వెనుక భూ వివాదం ఉందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని అప్పట్లోనే ఎంవీవీ ఖండించారు. ఈ కేసులో సీబీఐ విచారణ జరిపితే కిడ్నాపర్లు ఇంట్లో ప్రవేశించిన నాటి నుంచి బయటకు వెళ్ళే వరకూ అన్ని బయటికి వస్తాయని అప్పట్లో అన్నారు కానీ సీబీఐకి ఇవ్వలేదు. ఇప్పుడు పోలీసులు మొత్తం బయటకు తీసుకు వచ్చేందుకు విచారణ ప్రారంభిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత ఎంవీవీ సత్యనారాయణ పెద్దగా బయట కనిపించడం లేదు. వివాదాస్పదమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధంగా ఉందని.. స్టాప్ వర్క్ ఆర్డర్ ఇచ్చారు. హయగ్రీవ భూముల కేసులో ఆయనపై కేసులు నమోదయ్యాయి.

# అవయవదానం చేసిన మంత్రి సత్యకుమార్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ మంత్రి సత్యకుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జీవన్ దాన్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అదే వేదికపై అవయవదానానికి అంగీకరిస్తూ సంతకం చేసారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా... ప్రజల్లో మార్పు రాలేదన్నారు. మన రాష్ట్రం లో 260 మంది అవయవ దానర్కోసం ముందుకు వచ్చారన్నారు. తెలంగాణలో ఎనిమిది వందల మంది ముందుకు వచ్చారన్నారు. ఇప్పటికే 90 వేల మంది అవయవ దానం కోసం ఎదురు చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ చెప్పుకొచ్చారు. యేటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని సత్య కుమార్ అన్నారు. జాతీయ స్థాయిలో చాలా స్వల్పంగా ఈ అవయవ దానమ రిజిస్ట్రేషన్ లు ఉన్నాయన్నారు. కొంత మందికి మతాచారాలు అడ్డుగా వస్తున్నాయని అంటున్నారన్నారు. తీసుకునేందుకు లేని అభ్యంతరం ఇచ్చేందుకు లేదన్నారు. ఏ దేవుడు అయినా పరులకు మంచి చేయమనే చెబుతారన్నారు. డయాలసిస్ సెంటర్ల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కిడ్నీల మార్పిడి కోసం ప్రజలు చాలా మంది క్యూలో ఉన్నారన్నారు. అవయవ దానం వల్ల అంత్యక్రియలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ అంశాలను సీఎం చంద్రబాబు దృష్టి కి తీసుకెళతానని సత్య కుమార్ పేర్కొన్నారు. అవయవదానం చేసిన వారి అంత్యక్రియల్లో కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీరవందనం చేసేలా మార్పులు తెస్తామన్నారు. ఆర్థికంగా కూడా ఆ కుటుంబానికి ఎంతో కొంత సాయం అందించాలని సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ మార్పులపై సీఎం సానుకూలంగా స్పందిస్తారని భావిస్తున్నానన్నారు. తన అవయవ దానం పై కుటుంబ సభ్యులకు సైతం సమాచారం ఇచ్చానని వెల్లడించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వైఎస్సార్సీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను ఎంపిక చేశారు. పార్టీలోని అందరి నుంచి సూచనలు తీసకున్న తర్వాత మాజీ మంత్రి బొత్స పేరును వైఎస్ జగన్ ప్రకటించారు. వైఎస్సార్సీపీ మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, కోలా గురువులు సీట్లు ఆశించారు.. అయితే జగన్ మాత్రం బొత్స వైపు మొగ్గు చూపారు. విశాఖపట్నం స్థానిక సంస్థల కోటాలో 2021 డిసెంబరులో రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే.

వైఎస్సార్సీపీ నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణిలు ఎమ్మెల్సీలుగా విజయం సాధించారు. వీరిలో వంశీకృష్ణ గతేడాది నవంబరులో వైఎస్సార్సీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. అయితే వైఎస్సార్సీపీ ఫిర్యాదు చేయడంతో శాసనమండలి ఛైర్మన్ వంశీకృష్ణ శ్రీనివాస్ను ఎమ్మెల్సీ పదవికి అనర్హుడిగా ప్రకటించారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికకు ఆగస్టు 6న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఆగస్టు 13 నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. ఆగస్టు 14న నామినేషన్ల పరిశీలన.. ఆగస్టు 16 ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. అనంతరం ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు పూర్తి చేస్తారు.. సెప్టెంబరు 6తో ఎన్నిక ప్రక్రియ ముగుస్తుంది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో కోడ్ కూడా అమల్లోకి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో ఎలాంటి ప్రారంభోత్సవాలు, మంత్రుల అధికారిక సమీక్షలు నిర్వహించకూడదు. ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఇక టీడీపీ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.. ఆ పార్టీ నుంచి గండి బాబ్జీ రేసులో ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సస్పెండ్ బాధాకరం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: యన్.టి.ఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీలో భాగంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు స్ఫూర్తిదాయకంగా పనిచేశారని, కొన్ని జిల్లాలలో అధికారులు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం వారికి షోకాజ్ నోటీసులు జారీచేయడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.జాని పాషా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక్కరోజులోనే 97శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ అందించామని, .సాంకేతిక సమస్యల వలన, ఉద్యోగుల స్మార్ట్ ఫోన్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలు మరియు స్మార్ట్ ఫోన్లు వివిధ కారణాల వలన ఫోన్లు పనిచేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 0.25 శాతం మంది సచివాలయ ఉద్యోగులు కొంత ఆలస్యంగా పెన్షన్ పంపిణీ ప్రారంభించినప్పటికీ సాయంత్రంలోగా వారికి కేటాయించిన లబ్ధిదారులకు 97 శాతం నుండి 100శాతం పూర్తి చేశారని వెల్లడించారు. ప్రభుత్వ లక్ష్యం సాధించడం కోసం సచివాలయ ఉద్యోగులు ఒక యజ్ఞంలా పింఛన్ పంపిణీ చేసి రికార్డు నెలకొల్పిన సందర్భంలో కొన్ని ప్రాంతాల్లో సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు జారీచేయడం వలన ఉద్యోగుల ఆందోళన చెందుతున్నారు.కనుక,అధికారులు సహృదయంతో ఉద్యోగుల సస్పెన్షన్లు ఎత్తివేయాలని కోరారు.

# బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు శుభవార్త

- తక్షణం 4జి సిమ్ ఉచిత సేవలు!
- గుంటూరు బిజినెస్ ఏరియా జిఎం శ్రీధర్ వెల్లడి
- నిమ్మరాజు చలపతిరావు హర్షం
- కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు కృతజ్ఞతలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గుంటూరు, ఆగస్టు 2: బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు సిమ్ కార్డును అప్ గ్రేడ్ చేసుకుని 4జి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. శ్రీధర్ గారు శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. బిఎస్ఎన్ఎల్ దశలవారీగా పాన్ ఇండియా ఆధారంగా 4జి టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. అయినప్పటికీ చాలా మంది వినియోగదారులు ఇప్పటికీ తమ మొబైల్ సేవలను 2జి, 3జి సిమ్ లో మాత్రమే ఉపయోగిస్తున్నారన్నారు. కష్టమర్లకు వారి ప్రాంతాల్లో 4జి సేవలు ప్రారంభించినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విని యోగదారులు సిమ్ ను అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి, 3జి, 4జి సేవలను ఆస్వాదించవచ్చని చెప్పారు. 4జికి అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి సేవలు కొనసాగుతాయని తెలిపారు. 3జి సేవలలో అంతరాయం ఏర్పడుతుందని తెలియజేసారు. 54040కి సిమ్ అనే సందేశాన్ని పంపడం ద్వారా కష్టమర్లు తమ సిమ్ రకాన్ని సులభంగా తెలుసుకోవచ్చని, అలాగే నేమ్ అని సందేశము పంపడం ద్వారా తమ పేరును సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు.

ప్రస్తుతం ప్రవేశపెట్టిన 4జి సిమ్ అప్ గ్రేడ్ ఆఫరును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల విస్తరణ పట్ల టెలికామ్ సలహా కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు. గడచిన మూడేళ్ల కాలంలో తమ కమిటీ హయాంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కమిటీ ఛైర్మన్ హోదాలో ఈ విషయమై లోక్ సభలో ప్రస్తావించారని, ఆపై ప్రధాని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. బిఎస్ఎన్ఎల్ 4జి సేవల వల్ల ముఖ్యంగా వెనుకబడిన పల్నాడు




ప్రాంతవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు ఎంపీ, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీకృష్ణదేవరాయలుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మిస్ యూనివర్స్-ఇండియాకు అర్హత సాధించిన కుప్పం యువతికి సీఎం అభినందన

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మిస్ యూనివర్స్-ఇండియాకు ఏపీ నుండి అర్హత సాధించిన చందన జయరాం అనే యువతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శుక్రవారం సచివాలయంలో కలిశారు.

కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, ఎం.కె.పురంనకు చెందిన చందనా జయరాం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన పోటీల్లో మిస్ యూనివర్స్ ఇండియాకు రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. ముంబైలో జరిగే మిస్ యూనివర్స్ ఇండియా పోటీల్లో ఏపీ నుండి చందనా పాల్గొనున్నారు. కుప్పం నుంచి చందనా జయరాం మిస్ యూనివర్స్-ఇండియా పోటీలకు అర్హత సాధించడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

# సంపద సృష్టి కేంద్రంగా అమరావతి

- గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి
- సీఆర్డీయే పరిధి పునరుద్ధరణ
- రాజధానిపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూ కేటాయింపులు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్ష చేసి.. ఆసక్తి చూపే, పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు . గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. . . గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. . ఎడ్యుకేషన్ హబ్గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు.గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి ... దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు. 2015లో తెచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8352 చదరవు కిలోమీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తేవాలని అధికారులకు సూచించారు. కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ -5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు సీఎంకి వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సల్టెంట్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బే అరెస్టు చేయలేదు..

- ఆయన ఇంకా దొరకలేదు
- వంశీ ఆచూకీ కోసం గాలిస్తున్నాం
- అనుచరుడు యూసఫ్ పఠాన్ను అరెస్ట్ చేశాం
- వంశీ అరెస్ట్ వార్తలపై పోలీసుల క్లారిటీ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని అరెస్టు చేయలేదని.. పోలీసులు క్లారిటీ ఇచ్చారు. వంశీ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడు యూసఫ్ పఠాన్ను అరెస్ట్ చేశామని స్పష్టత ఇచ్చారు. యూసఫ్ పఠాన్ ఉన్న కారులోనే వంశీ ఉన్నారనుకుని.. వంశీని అరెస్టు చేసినట్లు ప్రచారం జరిగిందని, ఆయన ఇంకా దొరకలేదని పోలీసులు అంటున్నారు. మరో అనుచరుడు రమేశ్ని నిన్న (గురువారం) రాత్ర అరెస్ట్ చేశామని తెలిపారు. వంశీ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని, హైదరాబాద్, గన్నవరం సహా పలు ప్రాంతాల్లో వంశీ కోసం గాలిస్తున్నట్టు వివరించారు.

**వంశీ అనుచరుల అరెస్టు -ఎస్పీ**

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయలేదని కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్ తెలిపారు. హైదరబాద్ నుండి గన్నవరంలోని తన ఇంటికి వచ్చిన వంశీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అని వచ్చిన వార్తలు వాస్తవం కాదని ఎస్పీ మీడియాకు తెలిపారు. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వంశీ అనుచరులను ఇద్దరిని అరెస్ట్ చేయునట్లు ఎస్పీ తెలిపారు. వంశీ అనుచరులైన రమేష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కోర్టు విధించిందని చెప్పారు. ఇక మరో అనుచరుడు రౌడీ షీటర్ యూసఫ్ పఠాన్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేసారు. అతడిని రేపు కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భేటీ అయ్యారు. శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీని మంత్రి కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు.

సూర్య
విజయవాడ
శనివారం
3 ఆగస్ట్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

స్నేహమేరా జీవితం – స్నేహమేరా శాశ్వతం.. అవధులు లేని స్నేహాన్ని ఆస్వాదించడం ఓ నేర్పు. మనసులో మాటను, సుఖదుఃఖాలను పంచుకోవడానికి, మనసును తేలిక పరుచుకోవడానికి ఓ అద్భుత నేస్తం కావాలి. అమ్మ రొమ్ము పాల వలె స్నేహ హస్తం కూడా స్వచ్ఛమైంది, పవిత్రమైందని మనకు తెలుసు. స్నేహితులు లేని వారు ఎక్కడా ఉండరు. ప్రాణమిత్రులను కలిగి ఉండడం ఓ అదృష్టం. అదో దేవుడిచ్చిన అపురూప వరం. స్నేహబంధానికి కులమతాల విభేదాలు లేవు, ఆర్థిక అంతరాలు ఉండవు. ఆగష్టు మాసంలో తొలి ఆదివారం, అనగా 04 ఆగష్టు 2024న భారతదేశవ్యాప్తంగా 'జాతీయ స్నేహ దినం (నేషనల్ ఫ్రెండ్షిప్ డే)'గా పాటించడం ఆనవాయితీగా మారింది. కొన్ని దేశాల్లో

## త్యాగానికి నిలువెత్తు నిదర్శనం స్నేహం

30 జూలై రోజున కూడా అంతర్జాతీయ స్నేహ దినం నిర్వహించబడుతున్నది. స్నేహ బంధాన్ని గుర్తు చేసుకోవడం, ప్రాణమిత్రులను కలుసుకోవడం, ఉల్లాసంగా ప్రకృతిలో మిత్రులతో గడపడం, కలిసి భోజనాలు చేయడం, స్నేహితునికి కృతజ్ఞతలు తెలపడానికి వేదికగా ప్రతి ఏటా ఆగష్టు మొదటి ఆదివారం, అనగా 04 ఆగష్టు 2024న జాతీయ స్నేహ దినాన్ని భారత దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. వ్యక్తుల మధ్యనే కాకుండా ఇరుగుపొరుగు, ప్రాంతాలు, దేశాల మధ్య కూడా స్నేహ వాతావరణం పెరిగితేనే విశ్వ శాంతి కపోతం స్వేచ్ఛగా ఎగురుతుంది. ఈ రోజున ఫ్రెండ్షిప్ బ్యాండ్లు ధరించడం, గ్రీటింగ్ కార్డులు/కానుకలు పంచుకోవడం, ప్రకృతి ఒడిలో ఆనందంగా గడపడం, కేకులు కట్ చేయడం, మిఠాయిలు పంచుకోవడం లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. 'నీ స్నేహితులెవరో తెలిస్తే నీ వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చనే' నినాదం మనకు విధితమే. స్నేహం జీవితంలో ఓ అంతర్భాగం. కుటుంబ సభ్యులు, సమీప బంధువులతో పంచుకోలేని పలు రహస్యాలకు కూడా స్నేహితులతో పంచుకోవడం, సలహాలు తీసుకోవడం, మనసులో భావాలను పంచుకోవడం జరుగుతుంది. స్నేహ బంధం భర్తీ చేయలేని అద్వితీయ భావన. సద్గుణాలు కలిగిన ప్రాణమిత్రులను పొందడం ఓ అదృష్టం. స్నేహితుడు బాధలో ఉపశమన లేపనంగా, సంతోషాన్ని రెట్టింపు చేసే చెలిమి చెలిమగా, ప్రమాదంలో ఆపన్న హస్తంగా, జారినపుడు ఊత కర్రగా, ఎదుగుదలలో పారాచూట్గా, ఆనందసాగర సృష్టికర్తగా, ఒత్తిడిని హరించే మృదు స్పర్శగా, అనారోగ్యంలో ఔషధంగా, మండుటెండలో మహావృక్ష నీడగా, నిరుత్సాహ వేళ ప్రేరణ కలిగించే అమృత హస్తంగా, ప్రతి పశ్నకు సరైన సమాధానమైన 'పవిత్ర స్నేహబంధం' బహు విధాలుగా ఉపయోగపడుతున్నది. హృదయాలను గెలిస్తే సంతోషాల ఆకాశంలో విహరించవచ్చు. సుఖాలను, స్వార్థాలను, లాభాలను మాత్రమే కోరుకునేది స్నేహం అసలే కాదు. జీవితాంతం మన వెంట వచ్చే అపురూప నిధి స్నేహం. పిల్లల నుండి పండు ముసలి వరకు స్నేహితుడు లేని వ్యక్తులు కనిపించరు. అందమైన స్నేహ భావానికి జంతువులు కూడా మినహాయింపు కాదు. దేవుడిచ్చిన అమూల్య వరమైన స్నేహంలో స్వార్థ బుద్ధికి తావు ఉండదు. వర్ణ వర్గ జాతి విభేదాలను మరిపించి మానసికంగా ఏకం చేయగల అపారశక్తి స్నేహానికి ఉంటుంది. సంతోషాన్ని పంచుకునే వారు సాధారణ స్నేహితులైతే, దుఃఖంలో కన్నీటిని దుడిచే హస్తాలే అసలైన స్నేహితులు అవుతారు. అందరికీ అనేకులు స్నేహితులు ఉంటారు, కాని కొందరు మాత్రమే ప్రాణమిత్రులు ఉంటారనేది వాస్తవం. స్నేహానికి దూరాలు, కంచెలు, సరిహద్దులు అడ్డురావు. స్నేహబంధం పరమ పవిత్రమని, స్నేహ హస్తాన్ని కోరుకోవడం, స్నేహహస్తాన్ని అందించడం మనందరి కర్తవ్యమని తెలుసుకుందాం. స్నేహానికి ఇవ్వడం మాత్రమే తెలుసు, తీసుకోవడాన్ని ఆశించదు. అపురూపమైన స్నేహాన్ని ఆసాంతం ఆస్వాదిద్దాం, ఆనందతీరాలు విహరిద్దాం.

# విమర్శల వలయంలో "నీతి ఆయోగ్

- పంచవర్ష ప్రణాళికల స్థానంలో వచ్చిన నీతి అయోగ్
- తక్కువ శ్రమ, వనరులతో అత్యధిక ఫలితాల సాధనే లక్ష్యం
- అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న భారత ప్రధానమంత్రి
- సిఎంలు, గవర్నర్లు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్ట్ నెట్ గవర్నర్లు సభ్యులు
- ప్రణాళికా బద్ధ వ్యూహాలతో నిలదొక్కుకున్న రష్యా




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఏదేశమైనా ప్రగతిబాటలో పయనించాలీ అంటే సమగ్ర ప్రణాళిక అవసరం. స్వాతంత్ర అనంతరం భారతదేశం ఇలాంటి ప్రణాళికాయుతమైన దిశగా మందుకు వెళింది. పంచవర్ష ప్రణాళికలు, నీతి అయోగ్ లు ఇవన్నీ ఇందులో భాగమే. ఒక ఆర్థిక వ్యవస్థ తనకున్న వనరులను అంచనా వేసుకొని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఒడిదొడుకులు లేకుండా తక్కువ శ్రమ, తక్కువ వనరులను ఉపయోగించి అత్యధిక ఫలితాలను పొందాలంటే ప్రణాళిక బద్ధమైన కృషి అవసరం.

**పంచవర్ష ప్రణాళికల చారిత్రిక నేపథ్యం:** 1929–30లలో ప్రారంభమైన ఆర్థిక మాధ్యం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయిపోయిన తరుణంలో రష్యా మాత్రమే నిలదొక్కుకోగలిగింది. ప్రణాళికబద్ధమైన కృషి వల్ల రష్యా ఆర్థిక మాంద్యం ప్రభావానికి గురికాకుండా నిలవడంతో ప్రపంచ దేశాలు దృష్టి కూడా ప్రణాళికల వైపు మళ్ళింది. రష్యా సాధించిన ప్రణాళికబద్ధమైన కృషిని నాటి భారత ప్రధాని నెహ్రూ రష్యా పర్యాటనలో చూసి ముగ్ధుడై భారతదేశానికి కూడా ఈ విధానాన్ని తీసుకొచ్చారు. మన దేశంలో 1951 నుంచి ప్రణాళికబద్ధమైన కృషి ప్రారంభమైంది.తన 65 ఏళ్ల చరిత్రలో ప్రణాళిక సంఘం 12 పంచవర్ష ప్రణాళికలను,6 వార్షిక ప్రణాళికలను 200 లక్షల కోట్లతో రూపొందించింది.

**నీతి–ఆయోగ్–ఆవిర్భావం:**కేంద్రంలో సూపర్ క్యాబినెట్ గా పేరుగాంచిన ప్రణాళిక సంఘం స్థానంలో నీతి ఆయోగ్ (జాతీయ పరివర్తన సంస్థను) ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో గత ప్రణాళిక సంఘం రద్దయిపోయింది.ప్రపంచీకరణ నేపథ్యంలో మారిన ఆర్థిక పరిస్థితులు, కొత్త సాంకేతికతలు,మేధో సంపద వినియోగం,పాలనలో పారదర్శకత లాంటి అంశాల ప్రాతిపదికన నీతి ఆయోగ్ ఏర్పడింది. దేశంలో ప్రణాళికా బద్ధమైన సమ్మిళిత అభివృద్ధికి,ఆర్థిక సంక్షేమ పథకాల ఆధారంగా ప్రణాళికలు తయారు చేసే ప్రధాన సంస్థగా ప్రణాళిక సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్' ను ఏర్పాటు చేశారు. "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ట్రాన్ ఫార్మింగ్ ఇండియా" అనే పేరుతో భారత ప్రభుత్వం 2017 జనవరి 1న దీనిని ఏర్పాటు చేసింది.నీతి ఆయోగ్ కేవలం సలహా సంస్థ మాత్రమే. ఇది ప్రభుత్వ విధానాలను, మార్గదర్శకాలను నిర్దేశించి ,మేధోపరమైన సలహా సంస్థగా దీన్ని రూపొందించారు.

**నీతి అయోగ్ కూర్పు మరియు నిర్మాణం:**దీనికి అధ్యక్షుడు భారత ప్రధానమంత్రి. ప్రధాని నియమించిన ఒక ఉపాధ్యక్షుడు.దీనిలో పూర్తి కాలం పనిచేసే సభ్యులు. తాత్కాలిక సభ్యులు కూడా ఉంటారు. తాత్కాలిక సభ్యులుగా దేశంలోని ప్రధాన యూనివర్సిటీలు, పరిశోధన సంస్థల నుంచి రొటేషన్ పద్దతిలో ఇద్దరిని నియమిస్తారు. సభ్యులుగా కేంద్రమంత్రి మండలి నుండి నలుగురు సభ్యులను ప్రధాన నియమిస్తారు. ముఖ్యకార్య నిర్వహణ అధికారి(సీఈవో)గా భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలో ఉన్న వారిని ప్రధానమంత్రి నియమిస్తారు.

**పాలక మండలి సభ్యులు:** రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు. నీతి అయోగ్ కింద ఏర్పడిన ప్రాంతీయ మండలంలో కొన్ని రాష్ట్రాలకు లేదా ఒక ప్రాంతానికి సంబంధించిన నిర్దిష్ట అంశాలను పరిశీలిస్తాయి.ఇది కీలక విధానాలకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యూహాత్మక సాంకేతిక సలహాలను అందించే మేధో కూటమిగా అభివర్ణిస్తారు. నిధులను కేటాయించే అధికారం ఆర్థిక శాఖకు ఉంటుంది. ప్రణాళిక సంఘం వివిధ మంత్రిత్వ రాష్ట్రాలకు నిధులు కేటాయింపుల చేసేటప్పుడు సూపర్ క్యాబినెట్గా వ్యవహరిస్తుంది అనే విమర్శ కూడా దీనిపై ఉంది.అయితే ఇది కేవలం సలహాలకే పరిమితం.

**ప్రస్తుత నీతి–ఆయోగ్ ఎందుకు వివాదం:** ప్రణాళికా సంఘం స్థానాల్లో నీతి ఆయోగ్ ను ప్రవేశపెట్టిన మోదీ ప్రభుత్వం చివరకు దాన్ని తమ రాజకీయ ప్రయోజనాల సాధనకు వేదికగా మార్చివేసింది. "ఇండియా" ఐక్య సంఘటనలోని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మినహా మిగతా ఏడు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించారు. దీనికి కారణం.. మోదీ ప్రభుత్వం బడ్జెట్ లో విపక్ష పార్టీలకు నిధులు కేటాయించకుండా పక్షపాతంతో "ఊతకాళ్ళ" ప్రభుత్వ ఏర్పాటులో సహకరించిన ఎన్ డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే అధికశాతం నిధులు మళ్ళించారు.దక్షణాది బీజేపేతర రాష్ట్రాలకు శూన్య హస్తం చూపారు. తెలంగాణకు 'గాడిద గుడ్డు' బహుకరించారు.దీనితో విపక్ష సీఎం లు అలిగి నిరసన తెలుపుతూ నీతి ఆయోగ్ సమావేశాలను బాయికాట్ చేశారు. కానీ, మమతా బెనర్జీ మాత్రం హాజరు అయ్యారు. కానీ ఆమెను ఐదు నిమిషాల కన్నా ఎక్కువసేపు సమావేశంలో మాట్లాడడం నివ్వలేదు. ఆమె మాట్లాడుతుండగానే మైక్ ఆపేశారు. దీనితో మమత ఆగ్రహంతో సమావేశాన్ని బయికాట్ చేసి బయటకు వచ్చారు. నీతీ ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించాలని తమిళనాడు, కర్ణాటక, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ,ఝార?ండ్,తెలంగాణ ముఖ్యమంత్రులు ముందే నిర్ణయించుకున్నారు. నీతి ఆయోగ్ సమావేశాలను ప్రతిపక్షలు రాజకీయం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం ఆరోపించింది.మైక్ కట్ చేయలేదని అధికార పక్షం చెప్పింది. మమత బెనర్జీ మిమర్శలను వినడానికి మోదీ సిద్దంగా లేరు. ఈ సమావేశాలలో రాష్ట్రాల సమస్యలు చెప్పకుండా కేవలం మోది చెప్పింది విని బయటకు రావటానికి మమత కూడా సిద్ధంగా లేరు. సభకు రాని వాళ్ళు ఏలాగు రాలేదు. వచ్చిన ఒక ప్రతిపక్ష నేత మాటను కూడా వినే సహనం లేనప్పుడు, ఈ సమావేశాలు రొటీన్ గా జరిపి ఏం ప్రయోజనం? అక్కడ జరిగేదల్లా 2047 నాటి వికసిత భారత్ ఎలా తయారవుతుందో రొటీన్ గా చెప్పటమే. మమత బెనర్జీ సభకు హాజరై మోదీ ప్రభుత్వ నాటకాలను జనం దృష్టికి తీసుకురావటంలో సఫలమయ్యారు.తనకు జరిగిన అన్యాయాన్ని భరించలేక జీవితంలో ఇకముందు ఎన్నడూ ఈ పనికిమాలిన సమావేశాలకు తిరిగి హాజరుకాను అని మమత తెగేసి ప్రకటించింది.దీని వెనుక కేవలం మమత ఆగ్రహం మాత్రమే లేదు. మోదీ నిరంకుశ విధానాలను ఎండగట్టే ధైర్య సాహసాలున్నాయి. 27–7–2024 ,శనివారం జరిగిన నీతి ఆయోగ్ సమావేశం ఏం చర్చించింది? ఏం నిర్ణయాలు తీసుకుంది? అన్నదానికన్నా మమత బెనర్జీ బైకాట్ వ్యవహారమే ప్రధాన వార్తా అంశం అయింది.ఇది ఆమెకే కాదు మొత్తం ప్రతిపక్షాల విజయం. ప్రాంతీయ పార్టీల ఆత్మగౌరవం నిలబెట్టడండంలో మమత సఫలమయ్యారు. మొత్తం ప్రతిపక్షాల వాణి ఇదేనని చాటి చెప్పగలిగారు. విపక్షాల గోడు వినడానికి సిద్ధంగా లేని సమావేశాలు ఎందుకు? మోదీ నిరంకుశ వైఖరి,అహంకారం అపకారం చేస్తుందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ చెప్పిన మాటను కూడా పెడచెవిన పెట్టడం శోచనీయం. మోదీ ప్రభుత్వ అహంకారం పూరిత ప్రవర్తనను ఆరెస్సెస్ కూడా గతంలో విమర్శించింది. మోదికి పరోక్షంగా హితవు చెప్పింది.ఆరెస్సెస్ అధికార పత్రిక పాంచజన్యలో వ్యాసాలు రాసింది. అయినా "మొండి వాడు మహా బలవంతుడు" అనే సామెత ఉందిగా. అందుకే పనికి రాని నీతి ఆయోగ్ ను రద్దుచేసి పాత 'ప్రణాళిక సంఘాన్ని' పునరుద్ధరించాలని మమతా బెనర్జీ అనడంలో అర్థం ఉంది.ప్రతిపక్షాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మమత బెనర్జీ స్పష్టంగా చెప్పారు. ఈ సందర్భంగా గోదీ మీడియా విమర్శలను విపక్షాలు లక్ష్యపెట్టాల్సిన అవసరం లేదు. గోవా, చత్తీస్ గడ్ రాష్ట్రాలు రెండింటిని కలిపినా బెంగాల్ అంతా ఉండవు. కానీ, ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఎక్కువ సమయం కేటాయించారు.ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకి 20 నిమిషాల పాటు ప్రసంగించడానికి అవకాశం ఇచ్చినప్పుడు వివక్షత లేదని అధికార పక్షం వాదిస్తే కుదరదు. మమతా బెనర్జీని ఇరుకున పెట్టడానికి మోదీ సర్కారు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు ఇవ్వటం లేదు. ఏదో రేషన్ షాప్ లో మోదీ ఫోటో లేదన్న కారణంగా అక్కడ రేషన్ సరఫరా అపేసి పేదల కడుపు మార్చింది. ఇది మోదీకి న్యాయమా?మోదీకి ఇంత ఫోటోల పిచ్చి ఎమిటో ఎవరికీ అర్థంకాదు. గతంలో కేసీఆర్ కూడా మోదీ ఏకపక్ష నియంతృత్వ దోరణినచ్చక నీతి ఆయోగ్ ను బహిష్కరించాడు.ఆ సమయంలో ఆయన ఆరు పేజీలు లేఖ రాసి తను నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరు కాకపోవడానికి కారణాలు తెలియజేశారు. ముఖ్యమంత్రులు నీతి అయోగ్ సమావేశాన్ని ఎందుకు బహిష్కరిస్తున్నారో అన్న అంశాన్ని ఇండియా ఐక్య సంఘటనలోని పార్టీలు చాలా బలంగానే చెప్పాయి. ఇటీవల ప్రతిపాదించిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసినట్టు మోదీ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి రూ.15000 కోట్లు ఇస్తామన్న మాట పచ్చి బూటకం. ఇది కేటాయింపు కాదు. గ్రాంటు కూడా కాదు. ఆ మేరకు రుణాలు ఇప్పిస్తామన్న హామీ మాత్రమే.ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోదీ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా మోసం చేశారు.ఏపీ ప్రజలు ఈ రుణ భారాన్ని దేవుడా అంటూ మోయాల్సిందే.మొదట స్పెషల్ స్టేటస్ అన్నారు,తర్వాత స్పెషల్ ప్యాకేజీ అన్నారు. ఇప్పుడు రాజధానికి బ్యాంకుల నుండి రుణ సౌకర్యం కల్పిస్తాం అంటున్నారు. రేపు ఇంకేమంటారో తెలియదు. బీహార్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఈ రెండు రాష్ట్రాలకు చేసామన్న మేలును ప్రతిపక్షాలు తప్పు పట్టడం లేదు. రాష్ట్రాల మధ్య వివక్షత వద్దు అనేదే ప్రతిపక్షాల ప్రధాన వాదన. ఇది వాస్తవం. అన్ని బడ్జెట్ కేటాయింపులను సునిశితంగా పరిశీలిస్తే మోదీ పక్షపాత ధోరణి నిజమని తేలుతుంది. కేసీఆర్ హయాంలో అమలు చేస్తున్న నీటిపారుదల పథకాలను అమోఘమైనవి అని, వాటికి నిధులు అందజేయాలని నీతి ఆయోగ్ సిఫారసులు చేసింది.కానీ మోదీ ప్రభుత్వం ఆ సిఫారసులను బుట్ట దాఖలు చేసింది.నీతి ఆయోగ్ సూచనలు సలహాలు పట్టించుకోనప్పుడు అది ఉండి ఏం ప్రయోజనం?ప్రతిపక్ష నాయకులు మాట్లాడు తున్నప్పుడు మైకులు ఆఫ్ చేయటం దుష్ట సంప్రదాయం. మోదీ హయాంలోనే ఇది లోక్ సభలో ప్రారంభమైంది.క్రమంగా అది రాజ్యసభకు పాకింది.సభలో మోదీ పేరెత్తితేనే లోక్ సభ స్పీకర్ 'ఓం బిర్లా' హాదలి పోతున్నారు."నో నో "అంటూ గట్టిగా అరుస్తుంటారు. ప్రతిపక్ష నాయకుల ప్రసంగాల్లో గిట్టని భాగాలను రికార్డులను తొలగింపు చేయడంలో రాజ్యసభ అధ్యక్షుడు జగదీప్ దనకర్ సకల రికార్డులు బద్దలు కొట్టేశారు. మైకులు నిలిపివేసే పద్ధతి ఇప్పుడు నీతి ఆయోగ్ కూడా అలవడింది. ఇది హాస్యాస్పదం.నీతి ఆయోగ్ లాంటి రాజ్యాంగ సంస్థలను గౌరవించకుండా రాజకీయ ప్రయోజనాలకు వేదికగా ఉపయోగించుకోవడాన్ని ప్రజలు హర్షించరు.

# ప్రమాద అంచున సింగరేణి-పోరాటమే శరణ్యం

- సింగరేణికి నష్టం తెచ్చే చర్యలు
- బీజేపీ నాయకుల నయవంచక హామీలు
- సింగరేణిపై బీజేపీ ,కాంగ్రెస్ వైఖరేమిటి?
- పార్టీల వేరు కానీ వారి లక్ష్యం, కార్యాచరణ ఒక్కటే
- గుర్తులు మాత్రం వేరు అనుసరించే ఆర్థికవిధానం ఒక్కటే.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఇప్పుడు కేంద్రంలో బీజేపీ,తెలంగాణ రాష్ట్రంలో మొన్నటిదాక బీఆర్ఎస్,నేడు కాంగ్రెస్... పార్టీల పేరు మాత్రమే వేరు. కానీ వారి లక్ష్యం,కార్యాచరణ మాత్రం ఒకటే.ఇక్కడ అన్నిపార్టీల లక్ష్యం ప్రభుత్వ రంగసంస్థలను తెగనమ్మడం,కార్పోరేట్ సెక్టారుకు ఊడిగం చేసి వారికి లాభాలు సమకూర్చి తరించటం. గతంలో కార్మికుల సంక్షేమం వారి భద్రత కోసం,పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వ రంగ సంస్థలకు కొన్ని ఉత్పత్తులను రిజర్వు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక ఉపయోగ కరమైన చట్టాలు చేసింది.కానీ1990 తర్వాత ప్రభుత్వ విధానాల్లో మౌలికంగా మార్పు వచ్చింది.సరళీకరణ,ప్రయివేటీకరణ,ప్రపంచీకరణ,ఆర్థిక విధానాలతో, మార్కెట్ల అన్వేషణతో మొదలైంది .గాట్ ఒప్పంద నియమాలు,వరల్డ్ బ్యాంక్ ఆర్థిక నియమాల నియంత్రణ, ఇంటర్ నేషనల్ మానటరీ ఫండ్ రుణాలు,వాటి అనువర్తిత నియమాలు, పీవీ నరసింహారావు,మన్మోహన్ సింగ్ అమలు చేసిన ఆర్థిక నియమ, నిబంధనలే ఆతరువాత బీజేపీ ప్రభుత్వం కూడా అనుసరిస్తూ వస్తుంది. పార్టీలు,సిద్ధాంతాలు,పార్టీ గుర్తులు మాత్రం వేరు. అనుసరించే ఆర్థికవిధానం ఒక్కటే.చంద్రబాబు ఈ ఆర్థిక విధానాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వేగంగా అమలు చేశాడు. వరల్డ్ బ్యాంక్,ఐఎంఎఫ్ స్థలకు దేశంలో బ్రాండ్ ఎంబాసిడర్ గా సీఈఓ గా పేరు పొందాడు.వీరి ఎజెండాలు కేంద్రంలో గానీ రాష్ట్రాలలో గానీ వేరు,వేరు. కనీ ఎజెంఢా మాత్రం ఒక్కటే.ఆ నేపథ్యం లోనే సింగరేణి ప్రయివేటీకరణ సమస్యను చూడాలి.మొదట కాప్టివ్ మైనింగ్ పేరుతో కోల్ ఇండియా,సింగరేణి నుంచి కోల్ కొనకుండా తానే ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నెమ్మదిగా సాధారణ బొగ్గు తవ్వకాల్లో కూడా ప్రయివేట్ సంస్థలకు చొరబాటుకు దారి చూపి ఆపై వెసులుబాటు కల్పించింది. లీజ్ ఒప్పంద విధానాల్లో సులభతరంగా మార్పులు చేసింది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం గత పదేళ్ళుగా దూకుడుగా ప్రయివేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గు వేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యను ఏమైనప్పటికీ ..ఇవేవీ వారికి ముఖ్యం కాదు.వారికి కేవలం లాభాలు దండు కోటమే లక్ష్యం.కార్పోరేట్ సెక్టారుకు ముఖ్యంగా మోదీ ప్రియ మిత్రునికి వ్యాపార సామ్రాజ్య విస్తరణలో ఇతోదికంగా సహకరించటం. రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వ రంగ సంస్థ.ఇదిలక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు.దానితో పాటు, కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది.విద్య, ఉపాది,సాంస్కృతి పరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ.ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలంపాటలను నిర్వహించటం ద్వారా ప్రయివేటీకరించడం ఎంత మాత్రం తగదు. ప్రయివేటీకరణ వల్ల ఆసంస్థతో పాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి ద్వారా బొగ్గు తవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారు చౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా,చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది.కార్మికుల, ప్రజల ప్రాధాన్యతలను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయటం దుర్మార్గం,శోచనీయం. ఈ అమానుష త్వానికి కారణం కార్పొరేట్లతో (ముఖ్యంగా అదానితో)మోదీ ప్రభుత్వానికున్న విడదీయరాని అను బంధమే అందుకు కారణమని తెలుస్తుంది.ఒక్కడి వ్యాపార ప్రయోజనాల కోసం ,ఈ బడా కార్పొరేట్ల లాభాల కోసం సక్షలాది కార్మికుల,వారిపై ఆధారపడ్డ ఇతర ప్రజల పొట్టలు కొట్టడమే మోదీ ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఈ దురాగతాన్ని వామ పక్షలాతో పాటు ఇతర విపక్షాలు ఉమ్మడిగా అడ్డుకోవాలి. సిపిఐఎం తలపెట్టిన ఈ చైతన్య యాత్రకు ప్రజలంతా స్వాగతం పలకాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ఈవిధానాలనుసామాన్య ప్రజలవద్దకు చేర్చాలి. పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి.యూపీఏ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియా లో10 శాతం వాటాలు అమ్మితే, మోదీ ప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మింది . క్రమంగా వాటికున్న హక్కులను నిర్వీర్యం చేయటం, తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003లో సింగరేణి 15 రోజులు పాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటం జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు. మోదీ ప్రభుత్వం నగదీకరణ పేరుతో ,ప్రయివేటు వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బుగ్గు దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితో పాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా విధించింది. ఆ విధంగా అదాని దెగ్గర దిగుమతుల రూపంలో బొగ్గు కొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో టన్ను బొగ్గు రూ.3,500, రూ.4000 కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఏపీ ప్రభుత్వం గతంలో టన్ను రూ.18 వేల రూపాయలు చొప్పున 7 లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. అట్లాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం జెన్ కో, ఎన్ టీ పీసీ, రూ.30 వేల కోట్లు బకాయిపడ్డాయి.అయినా సింగరేణి లాభం లోనే ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రయివేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది. తద్వారా చార్జీలు పెరుగుతాయి. ఈ విధానాల వల్ల ప్రజల మీద, సమాజం మీద తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. ప్రభుత్వ ఖజానా మీద కూడా పభావం ఉంటుంది. గోదావరి నది పరివాహ ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్ లను గుర్తించింది.ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది.' శ్రావణ ఫల్లి' లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాటలు ద్వారా దక్కించుకోవాలని బిజెపి ప్రభుత్వం నిర్ధేశిస్తుంది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రయివేటు వారికి ఇచ్చివేశారు.దీనివల్ల సింగరేణికి పని లేకుండా పోతుంది.క్రమంగా సింగరేణి నష్టాల లోకి జారుకుంటుంది. బీజేపీ పాలకులకు అదే కావాలి. అందుకే వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు,వారి కుటుంబాలు ఆశేష ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో బొగ్గు బ్లాకులన్నీ సింగరేణి హక్కుగా పరిగణించి తీరాలి.నేరుగా సింగరేణికే బొగ్గు బ్లాకులు ఇచ్చితీరాలి. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెపుతూనే, మరో ప్రక్క వేలం పాటలు పెట్టడం ఎందుకోసం? ఈ హామి పచ్చి భూటకం అని తేలటం లేదా? ఇది ప్రజలను,కార్మికులను పక్కదారి పట్టించి మోసగించడం కాదా! మొన్న జరిగిన వేలం పాట ప్రారంభం సందర్భంగా కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం తరపున పాల్గొనటం ఎంత మాత్రం సరికాదు.అసలు సింగరేణి సమస్యలపై కేంద్రంలో రాహుల్ గాంధీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాంగ్రెస్ వైకరేమిటో కార్మికులకు,ప్రజలకు స్పష్టం చేయాలి. మనుసుగులో గుద్దులాట వద్దు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగరేణి పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలి. ప్రస్తుత రాష్ట్ర శాసనసభ సమావేశాల్లోనే ఏకగ్రీవ తీర్మానం చేయాలి. వెనువెంటనే ముఖ్యమంత్రి నేతృత్వంలో అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకుపోయి ఒతితిడి పెంచాలి. దొడ్డిదారిని సింగరేణిని వేలం ద్వారా ప్రయివేటీకరించేందుకు జరిగే కుట్రను కార్మిక వర్గం,ప్రజలు,అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఐక్యంగా అడ్డుకోవాలి. వేలం పాటలను ప్రభుత్వ రద్దు చేసేదాక పట్టు విడవక పోరాడాలి.



# ప్రకృతి విలయ విధ్వంసంలో వయనాడ్

సుంకవల్లి సత్తిరాజు.
9704903463

కనీ వినీ ఎరుగని ప్రకృతి విలయం వయనాడ్ లో క్షణాల్లో జరిగిపోయింది. ఈ హఠాత్ పరిణామం కేరళ వాసులనే కాక, యావత్ భారతావనిని కదిలించింది. ప్రకృతి విలయాలను ఎదుర్కోవడానికి పటిష్ఠమైన కార్యాచరణ అవసరమనే భావన కలిగించింది. మానవ ప్రయత్న లోపం జరగరాదని హెచ్చరించింది.ప్రకృతి విలయ విధ్వంసంలో వయనాడ్ కకావికలమైపోయింది.ప్రకృతి విపత్తుల వలన సంభవిస్తున్న పరిణామాలను ప్రపంచంలోని పలు దేశాల్లో చూస్తూనే ఉన్నాం. ఈ అనర్థాల అనుభవాలను పాఠాలుగా స్వీకరించి,ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి, నష్టాన్ని సాధ్యమైనంత తక్కువ స్థాయికి తగ్గించడానికి అంతర్జాతీయ వేదికలు కృషి చేస్తున్నాయి.మానవ మేథస్సు కంటే ప్రకృతి అత్యంత బలీయమైనది.ఎన్నో పరిశోధనలు జరిగినా,ఎన్నో ఆవిష్కరణలు జరిగినా ఇప్పటి వరకు మానవుడు మృత్యువును,ప్రకృతిని జయించలేకపోయాడు. రోగానికి వైద్య పరంగా చికిత్స అందించవచ్చు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించవచ్చు. కాని ప్రకృతి విలయాలను ఆపడం సాధ్యం కాదు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వలన ప్రకృతి విపత్తుల వలన సంభవించే ప్రాణ నష్టాన్ని,ఆస్తి నష్టాన్ని పూర్తిగా నివారించలేకపోయినా కనీస స్థాయికి తగ్గించే అవకాశాలున్నాయి. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి, నష్టాన్ని సాధ్యమైనంత తక్కువ స్థాయికి తగ్గించడానికి ఐక్యరాజ్య సమితి కూడా తన వంతు కృషి చేస్తున్నది. ప్రకృతి లో సంభవించే తీవ్రమైన పరిణామాన్ని, మహా ప్రమాదాన్ని "విపత్తు" అని నిర్వచించవచ్చు. ప్రపంచాన్ని ఎలాంటి విపత్తులు లేకుండా కాపాడాలనే మానవ సంకల్పానికి వికల్పమే "వైపరీత్యం.ప్రకృతి విపత్తులన్నీ చాలా వరకు మానవ తప్పిదాల కారణంగానే సంభవిస్తున్నాయి.వరదలు,భూకంపాలు,తుఫానులు,సునామీలు ఇత్యాధులన్నీ సహజ విపత్తులు.ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగించి, విధ్వంసం చేసి, కోలుకోలేని విధంగా మానవజీవితాలను అతలాకుతలం చేసిన అనేక సంఘటనలు ఈ ప్రపంచంలో సంభవించాయి.అతివృష్టి వలన వరదలు సంభవించడం, ప్రజా జీవితాన్ని స్థంభింపచేయడం, అనావృష్టి వలన పంటలన్నీ ఎండిపోయి,ఆహారోత్పత్తి దెబ్బతినడం త్రాగడానికే నీరు లేక కటకట లాడడం మనం చూస్తున్నాం.వీటన్నింటినీ విపత్తులుగా పేర్కొనవచ్చు. జనజీవనానికి తీవ్ర విఘాతం కలిగించి,జీవనోపాధిని దెబ్బతీసి, ప్రాణాలకు,ప్రభుత్వ,ప్రజల ఆస్తులకు నష్టం కలిగించడంలో ప్రకృతి విపత్తుల పాత్ర అధికం. ప్రకృతి వైపరీత్యాల నుండి కోలుకుని,జనజీవనం సాధారణ స్థితికి రావడానికి సుదీర్ఘకాలం పడుతుంది.ఇలాంటి సందర్భాల్లో ప్రజాజీవనాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వాల,జాతీయ,అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల అవసరం ఎంతైనా ఉంది.మానవ జీవితాలను అతలాకుతలం చేసే ఇలాంటి ప్రమాదాలన్నీ సాధారణ స్థాయిని దాటి తీవ్రమైన స్థితికి చేరడం వలన విపరీతమైన ప్రాణనష్టం జరుగుతున్నది.ప్రకృతి వైపరీత్యాల్లో వాతావరణ పర్యావరణ,సంబంధమైన అంశాలు మిళితమై ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పడుతున్న వైపరీత్యాల్లో మానవ ప్రేరిత వైపరీత్యాలదే సింహభాగం.గత సోమవారం రాత్రి కేరళలోని వయనాడ్ జిల్లాలో సంభవించిన ప్రకృతి విలయం అనేక మంది ప్రాణాలను హరించింది. ప్రకృతి గర్జించి,మానవ విజ్ఞానాన్ని ప్రశ్నించింది.మానవాధిపత్యానికి మరణశాసనం లిఖించింది. సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా పెరిగినా,మానవ జీవితం ఎంత



సౌకర్యవంతంగా మారినా, ప్రపంచాన్ని మన గుప్పెట్లో బంధించినా, ఒక్క పెనుగాలికి మహా వృక్షాలు నేలకొరగక తప్పవు. మనం నిర్మించుకున్న ఆకాశహర్మ్యాలు నేలమట్టం కాకతప్పవు. ప్రకృతి విలయం ముందు మన విజ్ఞానం మూగబోక తప్పదు. ప్రకృతి ప్రళయ నాదానికి ప్రాణాలు గాలిలో దీపంలా మారి, ఆరిపోకతప్పదు అని చెప్పడానికి కేరళలోని వయనాడ్ లో సంభవించిన ప్రకృతి విలయం ఇందుకు ప్రత్యక్ష తార్కాణంగా పేర్కొన్నవచ్చు.రాత్రికే రాత్రే ఊహాతీతంగా వయనాడ్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి,వందలాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారు. కుంభవృష్టికి తోడు కొండలు విరగడం,బురద నీరు వరదలా ప్రవహించి,అందులో ప్రజలు కూరుకు పోవడం,వందల సంఖ్యలో ప్రజలు మరణించడం, చాలా మంది వలస కూలీల జాడ కనిపించకుండా పోవడం,క్షతగాత్రులను కాపాడడం కోసం ఆసుపత్రుల చుట్టూ పడిగాపులు కాయడం, మరణించిన వారి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటడంతో వయనాడ్ "మరుభూమి"గా మారి పోయింది. స్వల్పవ్యవధిలోనే ఇంతటి విధ్వంసం జరగడం ఆశ్చర్యకరంగా మారింది.గతంలో కూడా కేరళలో వరదలకు ఎంతో ప్రాణనష్టం జరిగింది. అయితే ఇప్పుడు సంభవించిన ఘోరమైన ప్రకృతి విపత్తు అత్యంత భయానకంగా అగుపిస్తున్నది.నిద్రలోనే ఎంతో మంది ఈ విలయానికి ప్రాణాలు కోల్పోయారు.కళ్ళు తెరిచి చూసేలోగా ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని, నిస్సహాయంగా చూస్తుండగానే ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. గ్రామాలకు గ్రామాలే తుడిచి పెట్టుకు పోయాయి.పొంగుతున్న నదులు, కొట్టుకొస్తున్న శవాలు , శిధిలాల క్రింద శవాలు, బురద నీటి ఉధృతికి తెగిపడిన శరీర భాగాలతో "గాడ్స్ ఓన్ కంట్రీ" గా పిలవబడుతున్న కేరళ కకావికలమైనది.ప్రకృతి ప్రకోపానికి వయనాడ్ విధ్వంసమైపోయింది.ఎందుకిలా జరిగింది? ఈ ప్రళయానికి కారణాలేమిటి? అని ప్రశ్నించుకుని విశ్లేషిస్తే, మానవ తప్పిదాలే ఈ విలయానికి అధికశాతం కారణంగా చెప్పకతప్పదు. సముద్రాలు వేడెక్కడం, భూ ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడం వలన వాతావరణంలో మార్పులు సంభవించి,ఆకస్మికమైన భారీవర్షాలు పడి, వరదలు సంభవించడం వంటి పరిణామాలు సంభవిస్తున్నాయి. అరేబియా సముద్ర ఉపరితల జలాలు వేడెక్కడం వలన ప్రకృతిలో మార్పులు జరిగి ప్రళయానికి దారితీసినట్లు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తున్నది.అందమైన పశ్చిమ కనుమల మధ్య ప్రకృతి విలయతాండవం చేయడం, వయనాడ్ ప్రకృతి విధ్వంసానికి చిగురుటాకులా వణికి పోవడం అత్యంత బాధాకరం. ప్రకృతి విలయాలను ఆపే శక్తి మనకు లేకపోయినా, ఇలాంటి విలయాల వలన జరుగుతున్న ప్రాణనష్టాన్ని ముందు జాగ్రత్త చర్యలతో కొంతవరకు అడ్డుకట్ట వేయవచ్చు. భూతాపాన్ని అరికట్టడం, ప్లాస్టిక్ ను నిషేధించడం వంటి చర్యలతో పాటుగా వాతావరణంలో సంభవిస్తున్న అవాంఛనీయ మార్పులకు గల కారణాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అంచనా వేయాలి. వాతావరణ శాఖ అత్యంత పటిష్టమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసుకుని,ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## సవరణ

నిన్న ఎడిట్ పేజిలో వచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి రైతులను నిండా ముంచిన ప్రభుత్వం వ్యాస రచయిత పేరు తప్పుగా ప్రచురితమైంది. సదరు వ్యాసరచయిత డా. ముచ్చుకోట సురేష్ బాబు 9989988912గా గమనించ మనవి.

# వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం

- బాధితులకు రాహుల్ గాంధీ హామీ
- ఘటనను పార్లమెంట్‌లో లేవనెత్తుతా..
- భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతా
- పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రానికి రాహుల్ డిమాండ్



వయనాడ్: కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి సర్వస్వం కోల్పోయిన బాధితులకు తమ వంతు అండగా నిలుస్తామని.. తమ పార్టీ తరఫున బాధితులకు 100కు పైగా ఇళ్లను కట్టి ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు వయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పర్యటిస్తున్నారు. తాత్కాలికంగా చెక్కతో ఏర్పాటు చేసిన వంతెనను దాటి బురద పేరుకుపోయిన ప్రాంతాల్లో వర్షంలోనే పర్యటించారు. స్థానిక అధికారులతో సమావేశం అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో ఇంతటి భయానక విషాదాన్ని మునుపెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మిగతా వాటి మాదిరిగా కాకుండా దీనిని భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అలాగే ఈ ఘటనను పార్లమెంట్లో లేవనెత్తుతామని చెప్పారు. ఈసందర్భంగా 100 ఇళ్ల హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో జరిగిన ప్రాణ, ఆర్థిక నష్టం గురించి అధికారులు ఆయనకు వెల్లడించారు. ఈ విషాదం జాతీయ విపత్తని అభివర్ణించిన రాహుల్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో వునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండు చేశారు. మరోవైపు ఈ విలయంలో సర్వం కోల్పోయిన వారికి మానసికంగా భరోసా కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 121 మంది మానసిక నిపుణుల బృందాన్ని వయనాడ్ పంపినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

### ఎలక్టోరల్ బాండ్లపై

# సిట్ విచారణకు సుప్రీం నో

- జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపిస్తూ పిటిషన్లపై సుప్రీం క్లారిటీ
- ఈ దశలో జోక్యం చేసుకోవడం తొందరపాటే
- చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోవచ్చనేది ఆలోచించాలి : సుప్రీం



ఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్ల విక్రయాలపై ప్రత్యేకంగా సిట్ వేసి విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరికి ఎంత లబ్ధి చేకూరింది అన్నది తేల్చాలని, అందుకోసం రిటైర్డ్ జస్టిస్తో కమిటీ వేసి విచారణ జరిపించాలని పిటిషన్లు వేశారు. రాజకీయ పార్టీలకు, కార్పొరేట్ డోనార్స్కి మధ్యలో ఎలాంటి లావాదేవీలు జరిగాయో బయటపెట్టాలని అందులో ప్రస్తావించారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్తో సహా జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ని తిరస్కరించింది. దీనిపై విచారణ జరిపించాలనడం సరి కాదని తేల్చి చెప్పింది. ఇది కచ్చితంగా తొందరపాటు అవుతుందని కోర్టు స్పష్టం చేసింది. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీలకు ఏ మేర విరాళాలు అందాయన్న వివరాలతో పాటు వాటికి సంబంధించిన ఇన్కమ్ ట్యాక్స్ వివరాలనూ వెల్లడించాలని పిటిషనర్లు కోరారు. కానీ సుప్రీంకోర్టు ఈ విజ్ఞప్తిని పక్కన పెట్టింది. ఇదంతా ఐటీ డిపార్ట్మెంట్లోని అధికారులకు సంబంధించిన పనులని, తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. పైగా ఈ దశలో ఇందులో జోక్యం చేసుకోవడం తొందరపాటు అవుతుందని వివరించింది. చట్టప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోవచ్చునేది మాత్రం ఆలోచించాలని, ఈ విషయంలో కోర్టు చేసేదేమీ లేదని వెల్లడించింది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్స్పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఇవి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. వెంటనే వీటిని రద్దు చేయాలని తేల్చి చెప్పింది. ప్రస్తుత పిటిషన్లపై విచారణ జరిగినప్పుడు అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ సిట్ని ఏర్పాటు చేయాలని వాదించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలంటే ప్రత్యేక కమిటీ అవసరమని అభిప్రాయపడ్డారు.

సుప్రీంకోర్టు మాజీ జడ్జి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. మరో సీనియర్ అడ్వకేట్ విజయ్ హన్సారియా కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా ఇచ్చిన డబ్బుల్ని విరాళాలుగా భావించలేమని వాదించారు. పార్టీలు బయట పెట్టని ఆస్తులన్నీ ఎలక్టోరల్ బాండ్స్ కిందకే వస్తాయని చెప్పారు. కానీ సుప్రీంకోర్టు మాత్రం అందుకు అంగీకరించలేదు.

రాజ్యాంగంలోని 32వ ఆర్టికల్ ప్రకారం ఇందులో జోక్యం చేసుకోవడం సరికాదు.

ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్లో క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపిస్తూ పిటిషన్లు వేశారు. కోర్టు నేతృత్వంలో ప్రత్యేకంగా సిట్ వేసి విచారణ జరిపించాలన్న ఈ పిటిషన్లను మేం తిరస్కరిస్తున్నాం. ఈ దశలో కోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోదు. ఇది కచ్చితంగా తొందరపాటు అవుతుంది అని - సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది.

### జేపీ వెంచర్స్‌కు

# సుప్రీంలో చుక్కెదురు

- 18కోట్ల ఫైన్ నుంచి విముక్తి కల్పించాలన్న విజ్ఞప్తికి నో
- అదనపు అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు
- జిల్లాలలో అధ్యయానికి మరింత సమయం కావాలని కోరిన కేంద్ర కమిటీ

ఢిల్లీ: ఇసుక అక్రమ తవ్వకాలు జరిపిన జేపీ వెంచర్స్కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన 18 కోట్ల జరిమానా నుంచి విముక్తి కల్పించాలని జేపీ సంస్థ చేసిన విజ్ఞప్తిని సుప్రీం ధర్మాసనం తోసివుచ్చింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంలో విచారణ ఆగస్టు 31కి వాయిదా వేశారు. ఆ లోగా అదనపు అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. జులై 30వ తేదీన ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ను క్షణ్ణంగా పరిశీలించి ఏమి చేయాలన్నది ఆదేశిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది. వరదల కారణంగా అక్రమ ఇసుక తవ్వకాల ఆనవాళ్లు కొట్టుకుపోయాయన్నారు. వాటిని తేల్చడానికి శాస్త్రీయ పద్ధతుల్లో విచారణ చేపట్టాలను కుంటున్నామని ఏపీ ప్రభుత్వం తెలిపింది. శాస్త్రీయ అధ్యయనానికి సంబంధించి కొన్ని సంస్థలను సంప్రదించా మని.. అన్నీ అధ్యయనం చేసి శాస్త్రీయ ఆధారాలతో నివేదిక అందించ డానికి మూడు నెలలు గడువు కావాలని ఏపీ ప్రభుత్వం కోరింది. అక్రమ తవ్వకాలకు బాధ్యులైన ఏపీ ఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిని సస్పెన్షన్ విషయాన్ని ఏపీ ప్రభుత్వం తరవున వాదించిన న్యాయవాది హుజేఫా అహ్మదీ కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. 8 జిల్లాలలో మాత్రమే ఇసుక అక్రమ తవ్వకాలపై అధ్యయనం చేశామని, మిగతా జిల్లాలలో అధ్యయానికి మరింత సమయం కావాలని కేంద్ర కమిటీ కోరింది.

**తదుపరి విచారణ ఆగస్టు 31కి వాయిదా**

వైసీపీ హయాంలో ఏపీలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం, కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేశాయి. అనంతరం సుప్రీంకోర్టు విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసింది. ఇప్పటికే 8 జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్నీ కోర్టు ముందు ఉంచామని అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన జేపీ వెంచర్స్ను వదిలిపెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో సుప్రీం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర కమిటీని సుప్రీంకోర్టు నియమించింది. అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిగినట్లు నిర్ధారించిన కమిటీ.. 8 జిల్లాల్లో తనిఖీ చేశామని.. చాలా చోట్ల భారీ వర్షాలు, వరదల కారణంగా అక్రమ తవ్వకాల ఆనవాళ్లు కొట్టుకుపోయాయయని.. శాస్త్రీయంగా నిర్ధారించుకునేందుకు మరికొంత గడువు కావాలని కేంద్ర అటవీ, పర్యావరణశాఖ కోరింది.

# బంగారు తెలంగాణ టీచర్లతోనే సాధ్యం

- తెలంగాణ ఉద్యమంలో టీచర్లది క్రియాశీలక పాత్ర
- ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి
- 26 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ మీ చేతుల్లో ఉందని వ్యాఖ్య
- విద్యా విధానం బాగుపడితే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న సీఎం
- బడ్జెట్‌లో రూ.7.3 శాతం కేటాయించినట్లు వివరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని అన్నారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి ప్రసంగించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్ ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని చెప్పారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. ప్రొ.కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశామని చెప్పారు. తెలంగాణ బడ్జెట్లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం అని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం అని ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలి. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలి అని ముఖ్యమంత్రి రేవంతడ్డి పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో మరో

# అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

**తెలంగాణ శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంతడ్డి ప్రకటించారు. బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనిపై బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తిచేశామన్నారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని సీఎం రేవంతడ్డి చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామన్నారు. దీనికోసం హరియాణా విధానాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల కోసం బడ్జెట్లో రూ.321కోట్లు కేటాయించామన్నారు. యూసుఫ్గూడ, గచ్చిబౌలి, సరూర్నగర్ స్టేడియాల్లో క్రీడలు తగ్గాయని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రీడలు తగ్గి.. రాజకీయ కార్యకలాపాలు పెరిగాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్కు గ్రూప్-1 ఉద్యోగం ఇస్తున్నామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్కు ఆర్థికసాయం చేశామని.. ఇంటిస్థలం కూడా కేటాయించామని తెలిపారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకురావాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. వచ్చే సమావేశాల్లో క్రీడలకు సంబంధించిన పాలసీ తీసుకొస్తామని.. దీనికి సంబంధించి ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి అందరూ సహకరించాలని సీఎం కోరారు.



# ధరణి ఇక నుంచి భూమాత

## రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

- సమస్యలన్నీ పరిష్కారం దిశగా తెలంగాణ సర్కార్ చర్చలు
- ధరణితో ఏ ఊరిలో చూసినా భూసమస్యలే వచ్చాయి
- రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పెద్దల కోసమే ధరణి చట్టం తెచ్చారు!

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దరణి పోర్టల్ పేరును భూమాతగా మారుస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ధరణీతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ధరణీ చట్టం మూడు తలలతో మొదలై.. 33 తలలతో అవతరించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు భట్టి విక్రమార్క గారు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సమయంలో ఎక్కడికి వెళ్లినా ధరణీ సమస్యల గురించే ప్రజలు ఆయనకు వివరించారన్నారు. ధరణీని బంగాళఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేసారు.

ధరణి చట్టం ఇద్దరు వ్యక్తులు కూర్చుని చర్చించుకుని తెచ్చిన చట్టమని.. ధరణీతో సామాన్యులు అవస్థలు పడ్డారని పొంగులేటి తెలిపారు. ధరణీ వచ్చిన తరువాత ప్రతీ గ్రామంలో సమస్యలే ఉన్నాయన్నారు. అప్పటి సర్కార్ పెద్దలు ధరణీ పేరుతో ప్రజలకు దగా చేశారన్నది ముమ్మాటికి నిజమన్నారు. ధరణీ సమస్యలతో రైతులు రోడ్డున పడ్డారు. చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని గుర్తు చేసారు. సాదా బైనామాలకు నోటిఫికేషన్ ఇచ్చి ధరణీలో ఆ కాలమే పెట్టలేదని మండిపడ్డారు. 18 లక్షల ఎకరాల భూమిని పక్కకు పెట్టారని అలా ఎందుకు చేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

**సింగపూర్ కంపెనీకి తెలంగాణ భూముల తాకట్టు :** 2014 లో కేసీఆర్ ధరణి తెచ్చారు అప్పట్నుంచి కొండ నాలుకకి మందు వేస్తేఉన్న నాలిక పోయినట్టు ఉందన్నారు. భూసంస్కరణలకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ శ్రీకారం చుట్టారని భూ సంస్కరణలతో అనేక విషయాలు అనుసంధానమై ఉన్నాయన్నారు. ప్రధానిగా ఉన్నప్పుడు పీవీ కూడా భూ సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ధరణి నీ ఐఎల్ ఎఫ్ కంపెనీకి అప్పగించారంచారని.. అది దివాలా తీసిన కంపెనీ అన్నారు. ఆ కంపెనీ సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని.. సింగపూర్ కంపెనీ కి తెలంగాణ భూములు తాకట్టు పెట్టారని పొంగులేటి ఆరోపించారు. ధరణి తో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

**ధరణి పోర్టల్ రద్దు కాంగ్రెస్ ఎన్నికల హామీ :** ధరణి పోర్టల్ రద్దు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ. అధికారంలో రాగానే ధరణి సమస్యలపై అధ్యయనం కోసం కమిటీనీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇటీవల కొన్ని సిఫారసులు చేసినట్లుగా తెలుస్తోంది. ఆ సిఫారసుల మేరకు.. ధరణి పోర్టల్ భూమాతగా మార్చి.. సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### జాబ్ క్యాలెండర్‌పై

# బీఆర్ఎస్ మోకాలు అడ్డు

**గులాబీ పార్టీపై భగ్గుమన్న కాంగ్రెస్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని గన్పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధికార ట్విట్టర్ వేదికగా స్పందించింది. కేసీఆర్.. నాడు యువత నడ్డి విరిచి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నాటకాలు ఆడారని విమర్శించింది. నేడు ప్రజా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామంటే మోకాలు అడ్డు పెడుతున్నారని ఆరోపించింది.తెలంగాణ యువతను రాజకీయాలకు ఎలా వాడుకోవాలో, వారి జీవితాలను నాశనం చేసి, నీ కాల్మొక్త బాంచన్ అంటూ దొరల దగ్గర బానిసలుగా ఎలా బ్రతకాలో పక్కా ప్రణాళికలు బీఆర్ఎస్ రచించిందని వెల్లడించింది. తెలంగాణ యువత మేలుకుని, కేసీఆర్ కుట్రలను ఛేదించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొంది. ఒక్క గ్రూప్ 1 ఉద్యోగం భర్తీ చేయకుండా, ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ భర్తీ చేయకుండా ప్రభుత్వాన్ని నడిపి, వేసిన నోటిఫికేషన్ల ప్రశ్న పత్రాలు అమ్ముకొని, నిరుద్యోగుల ఆశలపై నిప్పు పెట్టిందని ఆరోపించింది.ఒక దశాబ్దపు యవ్వనాన్ని నాశనం చేసి వారి కుటుంబాలను ఛిద్రం చేసిందని పేర్కొంది. బీఆర్ఎస్ నీచమైన రాజకీయ ఆలోచనలు పసిగట్టిన తెలంగాణ మీకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా సమాధానం చెప్పిందని పేర్కొంది. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని, అహంకారం, దొరతనం పక్కన పెట్టి, తెలంగాణ వునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వండని, మీరు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోండని కోరింది.

## చేనేత దినోత్సవం రోజున నేతన్నలకు సత్కారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ పద్మశాలి కుల బాంధవులకు నమస్కారం ఈనెల అనగా ఆగస్టు 7వ తారీకు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత వృత్తిలో ఉన్నటువంటి పద్మశాలి కుల బాంధవులు పద్మశాలి సంఘాలు చేనేత సంఘాలు అందరం కూడా వారి గ్రామాలలో లేదా మండలంలో లేదా జిల్లాల్లో మన సంఖ్య ఎక్కువ ఉన్న గ్రామాలలో చేనేత దినోత్సవం సందర్భంగా ఒక కిలోమీటర్ పరిధిలో ర్యాలీ నిర్వహించగలరని మనవి. దీనివల్ల చేనేత వృత్తిని ప్రోత్సహించటం తో పాటు మన ఉనికిని చాటటానికి ఉపయోగపడుతుంది ప్రభుత్వం దృష్టిలో కూడా వీళ్ళందరూ చాలా బలంగా ఉన్నారు అనే ఒక విషయం ప్రభుత్వం దృష్టిలో పడుతుంది కాబట్టి ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీలు తీయగలరని మనవి చేశారు.

చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ర్యాలీలు తీసిన వారికి టాప్ టెన్ ర్యాలీలకు అనగా పాల్గొన్న వారిని ఎంపిక చేసి అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందికట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం చేతుల మీదుగా నారాయణగూడ పద్మశాలి భవన్‌లో మెమొంటోస్ అందజేసి సత్కారం చేయబడుతుందని రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, చేనేత విభాగ అధ్యక్షులు కందగట్ల బిక్షపతి నేతలు తెలిపారు.

### వయనాడ్ సహా.. పశ్చిమ కనుమల్లో..

# 56వేల చ.కి.మీ సున్నిత ప్రాంతమే!

- ఆరు రాష్ట్రాల్లో ఆవరించి ఉన్న పశ్చిమ కనుమలు
- వయనాడ్ విషాదం వేళ కేంద్రం కీలక చర్యలు
- ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రం



ఢిల్లీ: వయనాడ్లో విషాదం వేళ కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. ఆరు రాష్ట్రాల్లో ఆవరించి ఉన్న పశ్చిమ కనుమల్లో దాదావు 56వేల చ.కి.మీ పరిధిని పర్యావరణ సున్నిత ప్రాంతంగా ప్రకటిస్తూ ఐదో ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన 13 గ్రామాలు కూడా ఇందులో ఉన్నాయి. పర్యావరణ సున్నిత ప్రాంతాలకు సంబంధించి తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్పై ఏమైనా అభ్యంతరాలు, సలహాలు ఉంటే 60 రోజుల్లోగా తెలియజేయాలని కోరింది.



వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో దాదావు 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పర్యావరణ సున్నిత ప్రాంతాలకు సంబంధించి జులై 31న కేంద్రం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. కేరళలో ఇటీవల ప్రభావానికి గురైన వయనాడ్లోని 13 గ్రామాలు సహా మొత్తం 9993.7 చ.కి.మీ విస్తీర్ణాన్ని సున్నిత ప్రాంతంగా ప్రభుత్వం పేర్కొంది. మహారాష్ట్రలో 17,340 చ.కి.మీ, కర్ణాటకలో 20,668చ.కి.మీ, తమిళనాడులో 6914చ.కి.మీ, గోవాలో 1461చ.కి.మీ, గుజరాత్లో 449 చ.కి.మీ ప్రాంతం దీని కిందకు వస్తుందని తెలిపింది.

ఈ ముసాయిదా ప్రకారం ఆయా ప్రాంతాల్లో మైనింగ్, క్వారీ, ఇసుక తవ్వకాలు నిషేధం. ఇప్పటికే అక్కడ మైనింగ్ కార్యక్రమాలు చేపడుతుంటే మాత్రం.. వచ్చే ఐదేళ్లలో దశల వారీగా వాటికి ముగింపు పలుకుతారు. కొత్తగా థర్మల్ పవర్ ప్రాజెక్టులు కూడా నిషేధం. ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను కొనసాగిస్తారు. అయితే, వాటి విస్తరణకు మాత్రం అనుమతి ఉండదు. కొత్తగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు, టౌన్షిప్ల నిర్మాణమూ నిషేధం.






## ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ అక్రమాలపై సీఐడీ విచారణ

● మద్యం రేట్లు విచ్చలవిడిగా పెంచి పేద వాడిని దోచుకున్న గత ప్రభుత్వ విధానానికి స్వస్తి ● సమగ్ర అధ్యయనం తర్వాత కొత్త ఎక్సైజ్ పాలసీ : సీఎం చంద్రబాబు నాయుడు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఐడీతో దర్యాప్తు జరిపిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్నకారణంగా గత 5 ఏళ్లలో జరిగిన లావాదేవీలపై అన్ని ఫైళ్లు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఊహించని స్థాయిలో 5 ఏళ్లలో మద్యంలో అక్రమాలు జరిగాయని...దీనిపై అన్ని లావాదేవీలు సీఐడీకి అందించాలన్నారు. ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు నాణ్యత లేని మద్యం ఏపీలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం ధరలు నియంత్రించాలి... నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. మద్యం సేవించేవారితో మాన్పించడం సాధ్యం కాకపోయినప్పటికీ...తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే నాణ్యత మద్యం లేకుండా చేస్తే కొంత వరకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుందని అన్నారు. నాటి మద్యం ధరలు భరించలేక చాలా మంది గంజాయి, కల్తీ మద్యం, నాటుసారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారని అన్నారు. ఇష్టారీతిన పెంచిన ధరలు పేదల జీవితాలను మరింత నాశనం చేశాయని...ఆ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. తమకు వచ్చిన ఆదాయాన్నంతా పేదలు మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.



# ఎస్సీ వర్గీకరణకు రేవంత్ సై

## మరి ఏపీ సీఎం బాబు పరిస్థితి ఏంటి?

● సుప్రీం తీర్పుపై ఆచితూచి స్పందిస్తున్న ఏపీ ప్రభుత్వం
● సమైక్య ఆంధ్రాలో తొలుత వర్గీకరణ ఆరంభించింది బాబే

అమరావతి... ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కీలకమైన తీర్పును వెలువరించింది. ఎస్సీ రిజర్వేషన్ కోటాలో ఉప కులాలకు సబ్ కోటా కేటాయించుకునేందుకు రాష్ట్రాలకు అధికారం కల్పించింది. ఒకప్పుడు ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. ఈ తీర్పును అమలు చేసే విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పరిస్థితి ఉంది. తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అక్కడ వెంటనే ఈ తీర్పును అమలు చేసి వర్గీకరణ చేయాలని ఆ ప్రభుత్వం దూకుడుగా ఉండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఆచితూచి స్పందిస్తోంది.

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పుతో మార్గం సుగమం అవడంతో తెలంగాణ ప్రభుత్వం తర్వాత కార్యాచరణపై దృష్టి పెట్టింది. ఎస్సీలలో వెనుకబడిన ఉపకులాలను గుర్తించే ప్రక్రియను మొదలుపెట్టనుంది. తెలంగాణలో రాజకీయంగా కూడా అనుకూల పరిస్థితులు ఉన్న దృష్ట్యా అధికారంలో ఉన్న ప్రభుత్వానికి కోటా అమలు చేయడంలో ఇబ్బందులు ఉండకపోవచ్చు. ఎస్సీ కేటగిరిలో ఎక్కువ సంఖ్యలో ఉన్న తమకు సరైన రిజర్వేషన్ ప్రయోజనాలు దక్కడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి పేరుతో మందాకృష్ణ మాదిగ నేతృత్వంలో వాళ్లు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. తెలంగాణలో వీరి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. రిజర్వేషన్ అమలుపై పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే దఖలు పడటంతో..ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తోంది.

**రిజర్వేషన్ పై కమిషన్..?**

ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏం చేయాలన్న దానిపై ప్రభుత్వ వర్గాలు ఆలోచిస్తున్నాయి. ఇక్కడ ఎస్సీ వర్గీకరణ కొత్తకాదు. ఇంతకు ముందు జరిగిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు ఎస్సీవర్గీకరణ చేశారు. 1996లో వర్గీకరణ ఏర్పాటు చేయడానికి ముందు జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ను ఏర్పాటు చేశారు. ఆయన ఇచ్చిన రిపోర్టు ఆధారంగా 1997 నుంచి రిజర్వేషన్ అమలు చేశారు. 2004లో సుప్రీం కోర్టు సబ్ కేటగిరి రిజర్వేషన్ను కొట్టేసింది. ఇప్పుడు కూడా అలాంటి కమిషన్ను ఏర్పాటు చేసి రిజర్వేషన్ అమలు చేయాలా లేక ఎస్సీలలో వెనుకబడిన కులాలను గుర్తించేందుకు సర్వే చేయాలా అని ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్ అమలు ఎలా చేయాలన్న ప్రక్రియను సుప్రీంకోర్టు నిర్దేశించనప్పటికీ.. ఉపకులాలను గుర్తించడానికి నిర్దిష్టమైన డేటా ఉండి తీరాలని చెప్పింది. వర్గీకరణ సమతుల్యంగా ఉండాలని.. గుర్తింపు న్యాయబద్ధంగా ఉండాలని చెప్పింది.

**అవసరమైతే ఆర్డినెన్స్ సీఎం రేవంత్...**

సుప్రీం తీర్పు వచ్చిన సమయానికి అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ వెంటనే స్పందించారు. తీర్పును స్వాగతించిన ఆయన వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ను అమలు చేస్తామన్నారు. జాబ్ కాలెండర్ రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఈ రిక్రూట్మెంట్లోనే వర్గీకరణను అమలు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్న వాళ్లు మాదిగలు. తెలంగాణలో ఎస్సీల్లో దాదాపు 70శాతం వారే ఉన్నారు. వర్గీకరణ అమలు చేస్తే.. రాజకీయంగా కూడా పార్టీకి లాభం. దీంతో రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేసేందుకు దూకుడుగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలోనే డప్పు కొట్టి వర్గీకరణను స్వాగతించిన రేవంత్ ఇందుకోసం అవసరమైతే ఆర్డినెన్స్ కూడా తీసుకొస్తామని ప్రకటించారు.

**ఆంధ్రలో పరిస్థితి వేరు..!**

ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన సీఎంగా ఘనత దక్కించుకున్నారు చంద్రబాబు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కూడా ఆ క్రెడిట్ ఆయనకు ఇచ్చారు. అలాంటి చంద్రబాబు ఇప్పుడు వర్గీకరణ అమలు విషయంలో సందిగ్ధంలో ఉన్నారు. తెలంగాణ అంత వేగంగా ఆంధ్రలో స్పందించే పరిస్థితి లేదు.

ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లనైతేనేమీ, తెలంగాణలో ఉన్న మాదిగల సంఖ్యాబలం వల్లనైతేనేమీ చంద్రబాబు అప్పుడు అమలు చేశారు. ఇప్పుడు రాష్ట్రాలు విడిపోయాక కోస్తా ప్రాంతంలో మాలలు ఎక్కువగా ఉన్నారు. ఎస్సీ కోటా 15శాతంలో ఎక్కువ భాగం ఆర్థికంగా విద్యాపరంగా ముందున్న మాలలే ఎక్కువగా పొందుతున్నారని ఎమ్మార్పీఎస్ ఉద్యమం పుట్టుకొచ్చింది. చంద్రబాబు కోటాను అమలు చేశాక... కు వ్యతిరేకంగా మాలమహానాడు ఉద్భవించింది. అప్పట్లో కాంగ్రెస్ వాళ్లకి మద్దతిచ్చింది. జనాభా పరంగా కోస్తాలో ఎక్కువగా ఉన్న తమకు ఈ ఉపకోటా వల్ల అన్యాయం జరుగుతుందన్నది మాలల ఆందోళన. ఇప్పుడు కొత్త రాష్ట్రంలో కోస్తా జిల్లాల్లో మాలల సంఖ్య ఎక్కువ. కోటా అమలు చేస్తే వారి ఆగ్రహానికి గురి కావలసి ఉంటుంది. ఇప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం మాత్రమే కాదు ఏ పార్టీ కూడా దీనిపై నేరుగా స్పందించేందుకు సిద్ధంగా లేవు. ప్రభుత్వంలోని మంత్రులు మాత్రం సుప్రీంకోర్టు



ఇప్పుడు చెప్పిన దానిని ఒకప్పుడు చంద్రబాబు చేసి చూపించారని ఆయన ఘనతను చెప్పేందుకు ప్రయత్నించారు తప్ప... దీనిని అమలు చేస్తామని అధికారికంగా చెప్పలేదు.

**వర్గీకరణ జరిగింది ఇలా..**

ఎస్సీకోటాలోని 15శాతం రిజర్వేషన్ను కేవలం కొన్ని కులాలు మాత్రమే పొందుతున్నాయని ఉద్యమాలు మొదలయ్యాయి. నేతృత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇది తీవ్రంగా జరిగింది. వాళ్ల పోరాటానికి తలొగ్గి చంద్రబాబు 1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఆయన సిఫారసుల మేరకు 1997లో ఎస్సీ కోటానుగా వర్గీకరించారు. కేటగిరిలోని రెల్లి ఇతర కులాలలకు 1శాతం, కేటగిరిలోని మాదిగ ఇతర కులాలకు 7శాతం, కేటగిరిలోని మాల ఇతర కులాలకు 6శాతం ,  కేటగిరిలోని ఆది ఆంధ్ర ఇతర కులాలకు ఒక శాతం రిజర్వేషన్ కల్పించారు.అయితే కమిషన్ సిఫారసులు అప్పటికే అమల్లో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులకు భంగం కలిగిస్తున్నాయని మాల మహానాడు తప్పు పట్టింది. ప్రెసిడెండ్ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రాన్ని 6 జోన్లుగా విభజించి లోకల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. ఉపకోటా వల్ల ఆ యా ప్రాంతాల్లో జనాభా లేని చిన్న చిన్న ఉపకులాల వాళ్లు మాల, మాదిగ పేరుతో సర్టిఫికెట్లు తీసుకున్నారని ఆరోపణలున్నాయి. ఆ తర్వాత 2004లో సుప్రీంకోర్టు ఉపకోటాను రద్దు చేసింది.





## గడిచిన 50 రోజుల్లో 10వేలకు పైగా గ్రీవెన్స్‌కు అర్జీలు

● పారదర్శకంగా అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక
● సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అర్జీదారులందరికి న్యాయం జరిగేలా చర్యలు
● మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వస్తున్న అర్జీదారులకు ఇస్తున్న వినతులకు న్యాయం జరిగేలా... ప్రత్యేక చర్యలు చేపడతున్నామని.. దాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి.. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి.. గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు.. నాయకులు అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే 10 వేలకు పైగా అర్జీలు అందాయని.. ప్రతి అర్జీని సంబంధింత శాఖలకు, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు పంపి... వాటిని పరిష్కరించి. ఆ పరిష్కార ఫలితాన్ని మళ్లీ అర్జీదారునికి తెలియజేసేలా కృషి చేస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల మన్ననలు చూరగొనేలా నడుచుకొంటామని వారు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేడు పాల్గొన్ని ఇరువురు వినతులు స్వీకరించారు. విద్యుత్ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ అర్జీలను అందించారు. తన బిడ్డ చుండూరు కృష్ణతేజకు 90% అంగవైకల్యం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని... కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తన బిడ్డయందు దయ ఉంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కృష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. వెంటనే స్పందించిన మంత్రి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మేము టీడీపీకి చెందిన వాళ్లమని మా కొడుకు పూర్తి 100% అంగవైకల్యం ఉన్నా దివ్యాంగ పింఛన్ ఇవ్వడంలేదని.. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సంతకం పెట్టించుకు రావాలని.. అదికారులు చెప్పగా.. ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలే దని, పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని... తన కూమారికి పూర్తి అంగవైకల్యం పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. తన బిడ్డ సునీల్ కుమార్ ను నవజీవన సంస్థకు చెందిన వ్యక్తి తీసుకెళ్లి ఎన్నారై ఆసుత్రిలో చేర్పించి ప్రాణాలు తీశారని.. ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఒక్కగాని ఒక్క బిడ్డను చంపేసి అతని అవయువాలు తీసుకున్నారని... వెంటనే పోస్ట్ మార్టం చేసి నిజాలను బయట పెట్టాలని.. విజయవాడకు చెందిన తల్లి నిర్మల కుమారి నేతలముందు వాపోయింది. ఆమెకు ప్రభుత్వ పరంగా సాయం చేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని... అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున తమ పై దయ ఉంచి సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అగ్నిగోల్డ్ బాధితులు వాపోతూ గ్రీవెన్స్ లో వినతి అందించారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరుకు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ... వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేక పోతున్నానని.. వడ్డీలకు తెచ్చుకుని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీనేతల దుర్మార్గం వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని... దయచేసి ధాన్యం అమ్ముకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం సూదివారిపాలెం మరియు అంబటి వారిపాలెం గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ... ఈ రెండు గ్రామాలకు ఒకటే మంచినీటి చెరువు ఉందని... దాంట్లో చేపలు పెంచుతూ రసాయనాలు, జంతుకళేబరాలను వేస్తున్నారని.. తాగునీటిని కలుషితం చేస్తున్నారని.. నీటి కలుషితంతో చర్మవ్యాధులు, నరసావురం మండలం . చెర్ల గ్రామానికి చెందిన పసువులేటి కనకదుర్గ అనే మహిళ ఫిర్యాదు చేస్తూ... తోట లక్ష్మణ కుమార్. అనే వ్యక్తి వలన తన భర్తకు తాను విడాకులు ఇవ్వవలసి వచ్చిందని... తరువాత తోట లక్ష్మణ్ కుమార్ తనను పెళ్లి చేసుకున్నాడని కొంత కాలాని నువ్వు ఎవరో నాకు తెలియదని తన దగ్గర నుండి వెళ్లి పోవాలని ఇబ్బంది పెడుతున్నాడని.. కనక దుర్గ వాపోయింది.

తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని.. తనకు న్యాయం చేయాలని... లేదంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. గతంలో తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా హనుమంతావురం గ్రామం బూత్ నెంబర్ 195 లో వైసీపీ నాయకులు దొంగఓట్లు వేస్తుంటే... అడ్డుకున్నందుకు నాడు ఎస్సై చంద్రమౌళి తనను తీవ్రంగా దుర్భాషలాడి తన వయసును కూడా పట్టించుకోకుండా అవమానించాడని... టీడీపీ నాయకులు జె. వి రమణయ్య నాయుడు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. నాడు దొంగ ఓట్లకు సహకరించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని కోరారు. తాను గుంటూరు జిల్లాలోని దాసరిపాలెం ఐటీసీ కంపెనీలో పనిచేస్తుండగా తన చేతి వేళ్లు తెగిపోయాయని.. చేతివేళ్లు నష్టపోయిన తనకు కంపెనీ నష్టపరిహారం చెల్లించేందుకు నిరాకరిస్తోందని.. తనకు జాబ్ ఇప్పించి



ఆదుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టి చెరుకూరు మండలం పల్లపాడు గ్రామానికి చెందిన సాయి మహేష్ విగ్నప్తి చేశాడు.ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220 ఆత్మకూరు, 220 రాచర్లపాడు, 132 వింజమూరు సబ్ స్టేషన్ ల యందు తొలగించిన కార్మికులను తిరిగిని విదుల్లోకి చేర్చోవాలని వారు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మాకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని ఏపీసీఎన్ఎఫ్( ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది వాపోరారు. 18 నెలలుగా తమకు జీతాలు రాలేదని నేతలకు తెలిపారు. బాపట్ల జిల్లా  జీతాలు అడిగే దుర్భాషలాడుతుందని... తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు. కడప జిల్లా వేముల మండలం వేముల గ్రామానికి చెందిన బేరి దేవభూషణం విజ్ఞప్తి చేస్తూ.. తాను 2017వ సంవత్సరంలో చిన్నతోట కృష్ణారావు నుండి ఇళ్లు కొన్నామని... దానికి సంబంధించి పూర్తి డబ్బులు చెల్లించినా కృష్ణారావు, పార్థసారథిరెడ్డిలు కుట్ర పూరితంగా ఇంటిని రిజిష్ట్రేషన్ చేయడంలేదని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కు చెందిన మహిళన రూ. 20,000లకు చెందిన తన ఫోన్ ను రూ. 2000లకు తాకట్టు పెట్టానని.. ఆ డబ్బులు తిరిగి చెల్లించినా తన ఫోన్ ఇవ్వడంలేదని.. తన ఫోన్ ఇప్పించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. పార్టీకోసం పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవులను ఆశిస్తూ... నేడు పెద్ద ఎత్తున్న అర్జీలు తీసుకు వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావుకు అందజేశారు. తామ పార్టీకోసం చేసిన పనిని గుర్తించి తగిన నామినేటెడ్ పదవిని ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

## గంటాకు సింహాద్రి నారసింహ స్తోత్ర మంజరి పుస్తకం బహుకరించిన గంట్ల

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రపంచంలోనే వరాహ, నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ప్రత్యేకతని సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు శుక్రవారం గంటాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సింహాద్రి నాధుడికి చెందిన పద్య గానామృతంతో కూడిన సింహాద్రి నారసింహ స్తోత్ర మంజరి పుస్తకాన్ని గంటాకు గంట్ల శ్రీనుబాబు బహుకరించారు. ఈ పుస్తకంలో ముదుంబై వారి రచనలు అత్యంత



పేరు ప్రఖ్యాతులు పొందాయని అనేక ప్రత్యేకతలు ఉన్నాయని శ్రీను బాబు వివరించారు.వీటిని గాత్రం చేసిన వారికి, వీటిని ఆధారం గా పూజలు చేసుకున్న వారికి, విన్న వారికి కూడా ఎంతో పుణ్యఫలం లభిస్తుందని శ్రీనుబాబు గంటాకు తెలియజేశారు. ఈ పుస్తకంలో పద్య గానామృతం ఎన్నో మహిమలు విశేషాలు తెలియజేస్తుందని కష్టకాలంలో మనసుకు ప్రశాంతత చేకూర్చే అనేక స్తోత్రాలు ఈ పుస్తకం ప్రత్యేకత అని శ్రీను బాబు తెలియచేసారు.. ఇది తనకు శ్రీ వైష్ణవ మహా సభ ద్వారా ఇవ్వడం జరిగింది అన్నారు.. సింహాద్రి నాధుడు కు చెందిన మంచి పుస్తకం అందించిన గంట్ల శ్రీను బాబును గంటా అభినందించారు. సింహాద్రి నాధుడి దేవస్థానం అభివృద్ధికి తాను తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని గంటా శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.


### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)
జి.యన్.యస్.యస్. కడప

Ref.:నెం. ఎ/36/2023 తేది: 06.12.2023

**ఫారం (నమూనా) నెం.6ఎ**

(2013 వ సంవత్సరము 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందు హక్కు, పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 రూలు 19 సబ్ రూలు (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములకు కడప జిల్లా మైలవరం మండలము లోని కోన అనంతపురం గ్రామముల నందు ప్రజా ప్రయోజనమునకై అనగా **"జి.యన్.యన్,యస్. ఫ్లడ్ ఫ్లో కెనాల్ తవ్వకం కోసం ప్రతిపాదించిన భూములు కి.మీ.38.515 నుండి కి.మీ.38.640"** ప్రతిపాదించిన భూములు **1.30** ఎకరముల డికెటి భూమి కావలయునని ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున **2013** వ సంవత్సరము 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందు హక్కు, పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1)అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

ఇదే చట్టములోని సెక్షన్ **43 (1)** మేరకు ప్రభావిత కుటుంబాలకు సహాయ పునరావాస చర్యలు చేపట్టుట కొరకు ప్రభుత్వ ఉతర్వు నెంబరు 1 రెవిన్యూ (భూసేకరణ) తేది: **02.01.2015** నందు సంయుక్త కలెక్టర్, కడప వారిని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ గా నియమించబడినది.

ప్రభుత్వ భూసేకరణ ప్రజాహిత పనులు అంటే అనగా **జి.యన్.యస్.యన్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ తవ్వకం కోసం ప్రతిపాదించిన భూములు కి.మీ.38.515 నుండి కి.మీ.38.640** ప్రతిపాదించిన భూముల నిర్మాణమునకై సహేతుక పరిహారము - పారదర్శకత భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని సెక్షన్ 6(2) (సామాజిక ప్రభావిత) మదింపు మరియు సెక్షన్ 10(4) జాతీయ ఆహార భద్రత) లోని అంశములు భూసేకరణకు మినహాయయించబడినది.

ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు పైన పేర్కొన్న చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), జి.యన్.యస్.యన్., విభాగము-3, ముద్దనూరు వారికి, వారి సిబ్బందికి మరియు వారి పనివారలకు ఆ భూములు భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంల్లో సెక్షన్ 11 (4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), జి.యన్.యస్.యస్., విభాగము-3, ముద్దనూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని అమ్మకం / కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు ఈ భూములపై జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల సంబంధిత వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన 'తేదీ' నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప/ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) జి.యన్.యస్.యన్., విభాగము-3, ముద్దనూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

**షెడ్యూలు**

జిల్లా :- వై.యస్.ఆర్. కడప గ్రామము :- కోన అనంతపురం మండలము :- మైలవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణం (ఎకరములలో) | సేకరించవలసిన విస్తీర్ణం (ఎకరములలో) | ఆసక్తి గలవారి పేరు మరియు చిరునామా (శ్రీ/శ్రీమతి | హద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, కట్టడాలు వగైరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| డికెటి భూములు | | | | | | | | | |
| 1 | 40 | 49.72 | 1.30 | మూడే దీప్లా నాయక్ తండ్రి గూణా నాయక్ (0.65) | 40/1 బి1 | 1 | 40/1 బి2 | 40/1 బి1 | - |
| 2 | | | | మూడే హేము నాయక్ తండ్రి బుచ్చా నాయక్ (0.65) | | | | | |
| మొత్తము విస్తీర్ణము | | | 1.30 | | | | | | |

గమనిక: బహిరంగ ప్రకటనను http://kadapa.nic.in అను వైఎస్ఆర్ కడప జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో చూచుకొనుట కొరకు ఉంచమైనది.

సం/- **K. Kouser Bano,** *M.Pharm.,* స్పెషల్ కలెక్టర్ (భూ.సే), జి.ఎన్.ఎస్.ఎస్. కడప

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం
# సంచలన తీర్పు

## మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాట ఫలితం

## దేశ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలు

## కొన్ని వర్గాలలో మాత్రం తప్పని కినుకలు






**ఎస్సీ వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ దాదాపు తన జీవితానే అంకితం చేశారని చెప్పవచ్చు. ఆయన 1994లో మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) స్థాపించి అప్పటి నుంచి పోరాడుతూనే ఉన్నారు. దీని కోసం ఆయన కలవని పార్టీ లేదు. కలవని ముఖ్యమంత్రి లేరు. చివరికి ఇటీవల లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోడీని కలిసి మరోసారి మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి సాయం అర్థించగా ఆయన తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ విషయమై మాదిగ కుల సామాజిక వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా... మాల మహానాడు నేతలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని పార్టీలు దీనిని స్వాగతిస్తుంటే... మరికొన్ని మీమాంశలో పడిపోవటం గమనించదగ్గది... మరిన్ని వివరాలలోకి వెళితే....**

అసలు ఈ ఎస్సీ వర్గీకరణ అంటే ఏమిటి?దేనికి?అంటే ఎస్సీ జనాభాలో 10 శాతం మాత్రమే ఉన్న మాలలకు రిజర్వేషన్లలో 90 శాతం పొందుతూ ఎక్కువ లబ్ధి పొందుతుండగా, ఎస్సీలో 80 శాతం జనాభా ఉన్న మాదిగలకు కేవలం 10 శాతం రిజర్వేషన్లు మాత్రమే లభిస్తుండటం వలన విద్య, ఉద్యోగాల పోటీలో వెనుకబడిపోతున్నారు. కనుక బీసీలలో ఏ,బీ,సీ,డి అని వర్గీకరణ చేసిన్నట్లే ఎస్సీలో కూడా ఏ,బీ,సీ,డి అని వర్గీకరణ చేసి జనాభా ప్రతిపదికన మాదిగలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ పోరాటం కొనసాగించారు. .

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను రాష్ట్రాలు విభజించవచ్చని గురువారం కీలక తీర్పునిచ్చింది. ఉపవర్గీకరణకు సంబంధించి 2004లో సుప్రీంకోర్టు 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో ఇచ్చిన తీర్పు చెల్లదని తేల్చిచెప్పింది. అయితే, ఉపవర్గీకరణ చేపట్టే రాష్ట్రాలు- అందుకు సహేతుక కారణాలు చూపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనంలో జస్టిస్ బేలా త్రివేది మాత్రమే విభేదించగా మిగిలిన ఆరుగురు ఉపవర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపిన విషయం తెలిసిందే. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ బీఆర్ గవై, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ సతీశ్ చంద్ర సభ్యులుగా ఉన్నారు. వీరు ఈ కేసులో 6 తీర్పులను విడివిడిగా ఇచ్చారు. "రాజ్యాంగంలోని 14వ అధికరణం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చు. వాటికి ఆ హక్కు, అధికారం ఉన్నాయి. కనుక అవి తగిన విధివిధానాలు, మార్గదర్శకాలు రూపొందించుకొని అమలుచేయవచ్చు," అని ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచల తీర్పు చెప్పింది. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

**దశాబ్దాల వివాదం :** షెడ్యూల్డ్, తెగల వర్గాల వర్గీకరణ వివాదం దశాబ్దాలుగా ఉంది. ఎస్సీలుగా గుర్తింపు పొందిన వారిలో కొన్ని ఆధిపత్య కులాలకే అవకాశాలు దక్కుతున్నాయని ఇతరులకు దక్కడం లేదన్న అభిప్రాయం ఎస్సీల్లోనే ఉంది. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకూ మాలలు, మాదిగల్ని ఎస్సీ జాబితాలో చేర్చారు. మరికొన్ని కులాలు, ఉపకులాలు ఉన్నాయి. కానీ ప్రధానంగా మాలలు ఎక్కువ అవకాశాలు పొందుతున్నారని మాదిగ సామాజికవర్గం వారు వర్గీకరణ కోసం పోరాడారు. జనాభాలో మాదిగలు ఎక్కువగా ఉన్నా మాలలకే ఎక్కువ అవకాశాలు వస్తున్నాయన్న భావనతో మంద కృష్ణ మాదిగ ఉద్యమం ప్రారంభించారు. అది దశాబ్దాలుగా కొనసాగుతోంది. రాజకీయ పార్టీలు ఎక్కువగా వర్గీకరణకు కట్టుబడి ఉన్నాయని చెబుతూ డబుల్ గేమ్ ఆడుతూ రావడంతో అది వివాదాస్పదమయింది. గతంలో సుప్రీంకోర్టు కూడా వర్గీకరణ కుదరదని స్పష్టం చేసింది. కానీ ఇప్పుడు సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు చెప్పింది.

**గత తీర్పును కొట్టివేసిన ధర్మాసనం :** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై 20 సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ సమర్థనీయమని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే ఈ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు వెల్లడించింది. ఈ ఏడుగురులో జస్టిస్ బేలా త్రివేది మాత్రమే ఈ వర్గీకరణను వ్యతిరేకించారు. ఇదిలా ఉంటే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ఎస్సీ,ఎస్టీలు చాలా వెనుకబడిన వర్గాలున్నట్టుగా ఆధారాలున్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకత ఉందని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. కొన్ని కులాల్లో వర్గీకరణ చేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును అభిప్రాయపడింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో 2004 నవంబర్ 5న ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది.


### ప్రధాని నరేంద్ర మోడీ హామీ



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సంబంధించి పలు రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటిస్తే మరికొన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అయితే 2024 ఎన్నికల సమయానికి ముందు ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణలో ప్రత్యేకంగా సభ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఇటీవల కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం అడిగినప్పుడు కూడా వర్గీకరణకు తాము అనుకూలమేనని ప్రకటించింది. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

**ఎస్సీల్లో మొత్తం 59 కులాలు :** ఎస్సీ కేటగిరి కింద మొత్తం 59 వరకూ కులాలను గుర్తించారు. అయితే మాల, మాదిగ వర్గాలకు చెందిన వారే ఇందులో 70 శాతం వరకూ ఉంటారు. ఇతర కులాలకు చెందిన వారి సంఖ్య ముప్పై శాతం వరకూ ఉండొచ్చు. అయితే అవకాశాలు మాత్రం ఎక్కువగా మాల వర్గానికే వెళ్తున్నాయని మాదిగలతో పాటు ఇతర కులాల భావనం. మాలలు ఆర్థికంగా, విద్యాపరంగా కొంత అభివృద్ధి చెందారని కానీ ఇతర కులాలు అవకాశాలు అంది పుచ్చుకోవడంలో విఫలమయ్యారన్న కారణంతో మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాటాన్ని ప్రారంభించారు. రాజకీయంగా ప్రభావితం చేసే స్థాయికి ఉద్యమం చేరడంతో రెండో సారి సీఎం అయిన తర్వాత చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. 2000-2004 వరకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ను అమలు చేసింది. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆవిర్భవించింది. అప్పట్లో కాంగ్రెస్ నేతలు ఈ మాలమహానాడును ప్రోత్సహించడంలో ఎస్సీల్లో స్పష్టమైన చీలిక వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయపరమైన చిక్కుల్లో పడి ఆచరణ ఆగిపోయింది. మళ్లీ ఇప్పటికి అమల్లోకి తెచ్చే అవకాశాన్ని సుప్రీంకోర్టు కల్పించింది.

### వర్గీకరణకు ఆద్యుడు చంద్రబాబు



ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యపాత్ర పోషించారనే ప్రచారం ఉంది. సమైక్య రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అంటే 2000-2004లోనే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణని అమలుచేశారు. కానీ మాల మహానాడు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టువరకు వెళ్ళి పోరాడి అనుకూలంగా తీర్పు సాధించుకుంది. కనుక ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సాధ్యపడలేదు. కానీ ఇప్పుడు సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు మార్గం సుగమం అయ్యింది.

### ఇప్పుడే అసలు రాజకీయం ప్రారంభం !

ప్రస్తుత పరిణామాలు చూస్తూంటే.. ఎస్సీ వర్గీకరణ అనే అంశానికి సుప్రీంకోర్టు తీర్పుతో ముగింపు పడలేదు. అసలు ప్రారంభం అయిందని అనుకోవచ్చు. ఇక నుంచి అసలు వర్గీకరణ రాజకీయం ప్రారంభమవుతుంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుతో.. అన్ని రాష్ట్రాలకు అధికారాలు దఖలు పడినట్లే. ఇప్పుడు రాష్ట్రాలు వర్గీకరణ చేయాల్సి ఉంటుంది. అయితే ఇది అంత తేలిక కాదు. ఎందుకంటే వర్గీకరణకు వ్యతిరేకంగా కొన్ని కులాలు, అలాగే.. ఏబీసీడీలుగా వర్గీకరించే విష యంలో మరికొన్ని కులాలు తమ వాదన గట్టిగా వినిపించే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ పార్టీలు ఇలాంటి వాతావరణాన్ని తమకు అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం చేస్తాయనడంలో సందేహం లేదు. మాజీ ఎంపీ హర్షకుమార్ అసలు సుప్రీంకోర్టుకు ఎస్సీ వర్గీకరణ తీర్పు చెప్పే అధికారం లేదని తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించే ప్రశ్నే లేదని మాలలతో కలిసి ఉద్యమం చేస్తామని చెప్పారు. ఒక వేళ ఇతర వర్గాలు కలసి వచ్చి వర్గీకరణ కసరత్తు ప్రారంభించినా తాము అత్యంత వెనుబడిన వర్గమని ప్రతి ఎస్సీ కులం వాదిస్తుంది. అందరూ ఏ కేటగిరీలోనే ఉండాలనుకుంటారు. వీరందర్నీ సముదాయించి.. వర్గీకరణ చేయడం కత్తి మీదసామె. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో రాజకీయ పార్టీలకు ఊహించని సవాళ్లు ఎదురు కానున్నాయి. మద్దతిచ్చిన పార్టీలకే ఎక్కువ సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి.


### అడ్వాంటేజ్ కోసం ప్రయత్నిస్తే పార్టీలకే కష్టం !

ఎస్సీ వర్గీకరణను రాజకీయంగా వాడుకునేందుకు పార్టీలు తొందరపడితే రాజకీయంగా నష్టం సంభవించే అవకాశాలు ఉన్నారు. సుప్రీంకోర్టులో తీర్పు రాగానే.. ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా మార్పులు చేస్తామని వెంటనే వర్గీకరణ చేస్తామన తెలంగాణ సీఎం రేవంత్ ప్రకటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు జనాభా దామాషా ప్రకారం అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. చంద్రబాబునాయ్నుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన వర్గీకరణను ఇప్పుడు అమలు చేయలేరు. మారిన సామాజిక పరిస్థితులతో మరోసారి ఎస్సీ కులాలను నాలుగు విభాగాల కింద వర్గీకరించాల్సి ఉంటుంది. ఇందులో ఇతర పార్టీలు ఖచ్చితంగా రాజకీయం చేస్తాయి. అందులో సందేహం ఉండదు. మెజార్టీని ఆకట్టుకునే క్రమంలో .. ఇతర వర్గాలను నిర్లక్ష్యం చేస్తే.. మొదటికే మోసం వస్తుంది. రిజర్వేషన్లు, వర్గీకరణలతో రాజకీయం రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదే. ఇప్పుడు ఇలాంటి అంశంతో .. అధికార పార్టీలు రాజకీయం చేయాలనుకుంటున్నాయి.

### మేమే ముందుంటాం

సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ కులాల ఏబీసీడీ వర్గీకరణ కు అనుకూలంగా ఇతర రాష్ట్రాల కంటే ముందు మేమే అమలు చేస్తాం. ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేస్తాం. ఇందుకోసం అవసరం అయితే ఆర్డినెన్స్ ను తీసుకువస్తాం. మాదిగ సోదరులకు న్యాయం చేసే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుంది, మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణకు సంపూర్ణంగా అన్ని పక్షాలు సహకరించాలని ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా....

**– తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





# ప్రపంచ రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ

కొలంబో: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇటీవల టీ20 ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకున్న రోహిత్ ఇప్పుడు వన్డేల్లోనూ అద్భుతాలు సృష్టిస్తున్నాడు. శుక్రవారం శ్రీలంకతో జరుగుతున్న వన్డే సిరీస్లో హిట్మ్యాన్ రోహిత్ మరో అరుదైన ఘనతను సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్లో ఇప్పటి వరకు ఏ కెప్టెన్ చేయని ఘనతను రోహిత్ శర్మ సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్రపంచ నంబర్ 1 కెప్టెన్గా హిట్మన్ నిలిచాడు. శ్రీలంకపై 3 సిక్సర్లు కొట్టి రోహిత్ ఈ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ విషయంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ రికార్డును రోహిత్ బద్దలు కొట్టాడు. కెప్టెన్గా 234 సిక్సర్లు కొట్టాడు.
ఈ మ్యాచ్కు ముందు రోహిత్ పేరిట 231 సిక్సర్లు ఉన్నాయి. మూడు సిక్సర్లు బాది మోర్గాన్ను బీట్ చేశాడు. ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 211 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. టాస్ నెగ్గిన శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకుంది. పొట్టి కప్ తర్వాత విరామం తీసుకున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కుల్దీప్ బరిలోకి దిగారు. చాలా రోజుల తర్వాత శ్రేయస్, కేఎల్ రాహుల్కు తుది జట్టులో చోటు దక్కింది. శ్రీలంక జట్టులో పతిరన గాయం కారణంగా వైదొలిగిన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో షిరాజ్కు అవకాశం వచ్చింది.

# ఆస్ట్రేలియాపై భారత-
# హాకీ జట్టు విజయం

**● రెండు నిమిషాల్లోనే రెండు గోల్స్ చేసి భారత్ సంచలనం ● అదే ఊపును కొనసాగించి 3-2 తేడాతో గెలుపు ● 52 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాను ఓడించి చరిత్ర సృష్టించిన భారత్ ● జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్**



పారిస్‌: ఒలంపిక్స్ గ్రూప్ చివరి మ్యాచ్లో భారత హాకీ జట్టు విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై 3-2 తేడాతో గెలుపొందింది. పూల్ బి నుంచి ఇప్పటికే భారత్, బెల్జియం, ఆసీస్ క్వార్టర్ ఫైనల్ చేరాయి. ఒలంపిక్స్లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించడం 1972 తర్వాత ఇదే తొలిసారి. బెల్జియం చేతిలో ఓటమి నుంచి బయటపడిన భారత హాకీ జట్టు శుక్రవారం ఆస్ట్రేలియాను ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో భారత్ బలమైన ప్రదర్శన కనబరిచి 3-2తో ఆస్ట్రేలియా జట్టును ఓడించింది. దీంతో టీమ్ ఇండియా ఎట్టకేలకు 52 ఏళ్ల కరువును టీమ్ ఇండియా అంతం చేసింది. అంతకుముందు తొలి మ్యాచ్లో భారత్ 3-2తో న్యూజిలాండ్ను ఓడించింది. ఆ తర్వాత అర్జెంటీనాతో 1-1తో డ్రాగా పూర్తంది. ఐర్లాండ్పై టీమిండియా 2-1 తేడాతో విజయం సాధించింది. అయితే బెల్జియం చేతిలో భారత్ 1-2తో ఓడిపోవాల్సి వచ్చింది.

**పరాజయాలకు ప్రతీకారం :** ఈ ఒలింపిక్స్లో కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ భారత జట్టుకు బాధ్యతను నిర్వహించడంతో పాటు, పెనాల్టీ కార్నర్లు, పెనాల్టీ స్ట్రోక్ గోల్స్ చేయడంలో జట్టును నిరంతరం విజయపథంలో నడిపించాడు. గత కొన్నేళ్లుగా ఒలింపిక్స్, వరల్డ్కప్, కామన్వెల్త్ గేమ్స్లో టీమ్ ఇండియాకు తీవ్ర వేదనను అందించిన ఆస్ట్రేలియా జట్టుపై అదే ఫీట్ సాధించాడు.



దీంతో చివరకు 1972 తర్వాత తొలిసారిగా ఒలింపిక్స్లో ఆస్ట్రేలియాపై ఎన్నో పరాజయాలకు టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. అంతకు ముందు ఒక రోజు ముందు బెల్జియంతో జరిగిన కఠినమైన మ్యాచ్లో 1-2 తేడాతో ఓడిపోయిన టీమ్ ఇండియా గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్లో ఆస్ట్రేలియా నుంచి కఠినమైన సవాలును ఎదుర్కొందని చెప్పవచ్చు. టీమ్ ఇండియా మొదటి క్వార్టర్ నుంచి ఫ్రంట్ ఫుట్లో ఆడటం ప్రారంభించింది. రెండు నిమిషాల్లోనే రెండు గోల్స్ చేయడం ద్వారా 2-0 ఆధిక్యాన్ని సాధించింది. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. 12వ నిమిషంలో అభిషేక్ ఫీల్డ్ గోల్ చేసి, తర్వాతి నిమిషంలో కెప్టెన్ హర్మన్ప్రీత్ పెనాల్టీ కార్నర్ను గోల్గా మలిచాడు. ఆస్ట్రేలియాపై విజయంతో భారత్ తన గ్రూప్లో రెండో స్థానానికి చేరుకుంది.

**భారత్ ఆటగాళ్ల దూకుడు :** మ్యాచ్ ఆరంభంలోనే తమ వైఖరిని స్పష్టం చేసిన భారత ఆటగాళ్లు దూకుడుగా ఆడారు. ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియాను ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవనివ్వబోమని భారత్ ఉద్దేశం స్పష్టం చేసింది. ఫలితంగా తొలి క్వార్టర్లో భారత్ రెండు గోల్స్ చేసి భారీ ఆధిక్యం సాధించింది. పెనాల్టీ కార్నర్ను భారత్ పూర్తిగా సద్వినియోగం చేసుకోవడంతో తొలి గోల్ను అభిషేక్ చేయగా, రెండో గోల్ను కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ చేశాడు. పారిస్ ఒలింపిక్స్లో హర్మన్ప్రీత్ సింగ్కి ఇది ఐదో గోల్.




# హ్యాట్రిక్‌కు మరొక్క అడుగే..


**● 25 మీ. పిస్టల్ పోరులో ఫైనల్‌కు మను బాకర్**
**● మొత్తం 590 పాయింట్లతో టాప్2లో నిలిచిన మను**
**● పతకం సాధిస్తే ఒలంపిక్ చరిత్రలో సరికొత్త రికార్డు**
**● అందరి దృష్టి శనివారం ఫైనల్ పోరుపైనే**



పారిస్: ఒలంపిక్స్లో భారత యువ షూటర్ మను బాకర్ మరో సంచలన విజయం సాధించింది. హ్యాట్రిక్కు మరొక్క అడుగు దూరంలో నిలిచి ముచ్చటగా మూడో పతకానికి గురిపెట్టింది. ఇప్పటికే ఒలంపిక్స్లో రెండు పతకాలు సాధించిన మను బాకర్ మరో విభాగంలోనూ ఫైనల్కు దూసుకెళ్లింది. షూటింగ్ మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ పోరులో టాప్ 2లో నిలిచి ఫైనల్ కు అర్హత సాధించింది. శుక్రవారం జరిగిన క్వాలిఫికేషన్లో తొలుత ప్రిసిషన్ రౌండ్లో 294 పాయింట్లు సాధించి టాప్ 3లో నిలిచింది. ఆ తర్వాత ర్యాపిడ్ రౌండ్లో మరింత పుంజుకుంది. ర్యాపిడ్ తొలి సిరీస్లో ఏకంగా 100 పాయింట్లు సాధించింది. ఈ రౌండ్లో 296 స్కోరు సాధించి మొత్త 590 పాయింట్లతో రెండో స్థానానికి దూసుకెళ్లింది. మరో పతకానికి అడుగు దూరంలో నిలిచింది. శనివారం ఫైనల్ పోరు జరగనుంది. ఇదే విభాగంలో పోటీ పడిన మరో భారత షూటర్ ఇషా సింగ్ 581 పాయింట్లతో 18వ స్థానానికి పరిమితమైంది. శనివారం జరిగే ఫైనల్ పోరులో మను పతకం సాధిస్తే.. ఈ ఒలింపిక్స్లో హ్యాట్రిక్ పతకాలతో భారత ఒలింపిక్ చరిత్రలో సరికొత్త రికార్డును లిఖించనుంది. ఇప్పటికే ఈ ఒలింపిక్స్లో ఈ యువ షూటర్ రెండు కాంస్య పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో మూడో స్థానంలో నిలిచి కాంస్యం నెగ్గింది. ఆ తర్వాత మరో షూటర్ సరబ్జోత్ సింగ్తో కలిసి 10 మీటర్ల పిస్టల్ మిక్స్ డబుల్స్లో కాంస్య పతకం సాధించి ఒకే ఒలింపిక్స్లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళా క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది.

# ఒలింపిక్స్‌లో ఆమె.. అతడా? వివాదం





## ఇంతకూ ఎవరీ బాక్సర్ ఇమానె ఖెలిఫ్

పారిస్: ప్రపంచస్థాయి నేతలంతా పారిస్ ఒలింపిక్స్ మహిళల బాక్సింగ్ 66 కేజీల ప్రిక్వార్టర్స్.. ఏంజెలా కెరాని (ఇటలీ), ఇమానె ఖెలిఫ్ (అల్జీరియా) మధ్య జరిగిన బౌట్ గురించి తీవ్రంగా స్పందిస్తున్నారు. కేవలం 46 సెకన్లలోనే బౌట్ ముగిసింది. ఈనేపథ్యంలో ఖెలిఫ్ ఆటపై అందరి దృష్టి పడింది. ఆమెలో పురుష లక్షణాలున్నాయనే చర్చ మొదలైంది.

**ఇంతకీ ఎవరీ ఖెలిఫ్..?** 25 ఏళ్ల ఇమానె ఖెలిఫ్.. అల్జీరియాలోని తియారెట్ ప్రాంతానికి చెందిన బాక్సర్. ప్రస్తుతం ఆమె యూనిసెఫ్ అంబాసిడర్గా సేవలు అందిస్తోంది. బాక్సింగ్పై ఇష్టం పెంచుకున్న ఖెలిఫ్కు ఇంట్లోనే అడ్డంకి ఎదురైంది. తన కుమార్తె ఈ గేమ్ వైపు వెళ్లడం ఆమె తండ్రికి ఇష్టం లేదు. అయితే ప్రపంచస్థాయి క్రీడల్లో బంగారు పతకం గెల్చి, తదుపరి తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నది ఖెలిఫ్ ఆకాంక్ష. తనవారి నుంచి ఎదురైన వ్యతిరేకతను దాటుకొని 2018 వరల్డ్ ఛాంపియన్షిప్స్లో అడుగుపెట్టింది. 2019లో కూడా ఆ పోటీల్లో పాల్గొన్న ఆమె వరుసగా 17, 19 స్థానాల్లో నిలిచింది. టోక్యో ఒలింపిక్స్(2021)లో క్వార్టర్ ఫైనల్స్లో ఆమెను పరాజయం పలకరించింది. 2022లో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్స్లో రెండో స్థానాన్ని దక్కించుకుంది. అప్పుడు ఆమెను ఐర్లాండ్కు చెందిన అమీ బ్రాడ్హర్స్ట్ ఓడించింది. 2022లో ఆఫ్రికన్ ఛాంపియన్షిప్స్, మెడిటెర్రేనియన్ గేమ్స్లో, 2023 అరబ్ గేమ్స్లో బంగారు పతకాలు సాధించింది. **ప్రపంచ ఛాంపియన్షిప్లో డీఎన్ఏ పరీక్షలతో..** దిల్లీలో జరిగిన 2023లో జరిగిన వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్స్లో ఈ లింగ వివాదం మొదలైంది. తాము మహిళలమని చెప్తూ కొందరు అథ్లెట్లు తమ తోటి క్రీడాకారిణులను మోసగించే యత్నాలను మేం గుర్తించాం. ఇదంతా డీఎన్ఏ పరీక్షల తర్వాత వెల్లడిస్తున్నాం. వారిలో ఎక్స్, వై క్రోమోజోములు ఉన్నాయని తేలింది. వారిని ఆట నుంచి మినహాయించాం అని అప్పుడు ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోషియేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. వైద్యకారణాల వల్ల ఆమె ఆట నుంచి వైదొలిగిందని అప్పటి అల్జీరియన్ ఒలింపిక్ కమిటీ వెల్లడించడం గమనార్హం. అయితే భిన్న నిబంధనలు కలిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) మాత్రం ఖెలిఫ్కు ఈ విశ్వక్రీడల్లో పోటీపడే అవకాశం కల్పించింది. ఐబీఏ ప్రకటనపై ఖెలిఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అల్జీరియా గోల్డ్ మెడల్ గెల్చుకోవడం కొన్ని దేశాలకు ఇష్టం లేదని విమర్శించారు. ఇదొక కుట్రని, దీనిపై మౌనంగా ఉండలేమని వ్యాఖ్యా నించింది.

# ఒలంపిక్స్‌లో...
# 58ఏళ్ల బామ్మ అరంగేట్రం

**కల నెరవేర్చుకోవడానికి వయస్సుతో పని లేదని నిరూపించిన బామ్మ**



పారిస్: పెద్ద వయస్సు వచ్చాకా.. చాలా మంది కలలు కనడం మానేస్తారు. వాటిని నెరవేర్చుకోవడం గురించి ఆలోచించడం టైం వేస్టని అంటారు. ఎవరైనా వయస్సు అయిపోయిన వృద్ధులు పని చేస్తుంటే.. ఇంకా ఈ వయస్సులో ఎందుకు ఆ తంటాలు అని తరచుగా మనం వింటుంటాం. కానీ కలలను నెరవేర్చుకోవడానికి వయస్సు అడ్డంకి కాదని నిరూపించింది జియింగ్ జెంగ్. ఆమె ఎవరో కాదు చిలీ తరవున ఆడిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి జియింగ్ జెంగ్. ఆమె తన 58 ఏళ్ల వయస్సులో పారిస్ ఒలింపిక్స్లో అరంగేట్రం చేసింది. అతిపెద్ద వయస్సులో అరంగేట్రం చేసిన క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. గెలుపు ఓటమిని పక్కన పెడితే ఆ వయస్సులో ఇతర ఆటగాళ్లతో సమానంగా ఆడడం గ్రేట్ అనే చెప్పాలి. పరిస్థితులు ఏమైనా మీ కలలను సాధించకుండా ఆపలేవని ప్రపంచానికి రుజువు చేసింది. ఒలింపిక్స్లో పాల్గొన్న అతిపెద్ద వయస్సు ఉన్న మహిళగా రికార్డు నెలకొల్పింది. ఒలింపిక్స్లో పాల్గొనాలన్న తన చిరకాల కోరికను జియింగ్ జెంగ్ ఆలస్యంగా సాకారం చేసుకుంది.

చైనాలో జన్మించిన జియింగ్ జెంగ్ ప్రస్తుతం చిలీకి ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆమెకు అంత సులువుగా ఆ అవకాశం దక్కలేదు మరీ. దక్షిణ చైనాలోని ఫోషన్లో జన్మించిన జియింగ్ జెంగ్.. స్థానిక టేబుల్ టెన్నిస్ కుమార్తె. చిన్నతనంలో, ప్రొఫెషనల్ టేబుల్ టెన్నిస్ శిక్షణా సమావేశాలకు ఆమె తల్లితో పాటే వెళుతూ ఆ ఆట మీద ప్రేమను పెంచుకుంది. 18 ఏళ్ల వయసులో సొంత దేశమైన చైనా తరవున ఆడాలని తీవ్రంగా ప్రయత్నించింది. కానీ ఒలింపిక్స్ అరంగేట్రానికి ముందే ఆమె తనకెంతో ఇష్టమైన ఆటకు దూరమైంది. రెండేళ్ల తర్వాత 20 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ ప్రకటించింది. అనంతరం 20 ఏళ్ల పాటు ఫర్నిచర్ షాప్ నడిపింది. ఆ తర్వాత చిలీలో వివిధ టేబుల్ టెన్నిస్ జట్లకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించింది. కొవిడ్ సమయంలో ఆమె తిరిగి టేబుల్ టెన్నిస్ ఆడడం ప్రారంభించింది. కరోనా కాలంలో, జియింగ్ జెంగ్ టేబుల్ టెన్నిస్ ఆడటానికి బానిస అయ్యారు. ఆమెకు మ్యాచ్ ఆడాలనిపించింది.

ఆమెకు కుటుంబం కూడా సహకరించింది. ఆమె చిలీలోని ఇక్విక్లో ఫెడరేషన్ సహాయంతో ప్రాంతీయ టోర్నమెంట్లలో ఆడటం ప్రారంభించారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను ఒప్పించిన తర్వాత, 57 ఏళ్ల వయస్సులో 2023 సౌత్ అమెరికన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్కు కూడా అర్హత సాధించారు. 2023 శాంటియాగోలో జరిగిన పాన్ అమెరికన్ గేమ్స్లో జియింగ్ జెంగ్ చిలీ యొక్క సంచలన తారగా అవతరించింది. పారిస్ 2024 ఒలింపిక్స్లో ఆడే అవకాశాన్ని సంపాదించింది. మొత్తానికి 2024లో పారిస్ ఒలింపిక్స్లో ఆడి తన కలను నెరవేర్చుకుంది.

# నేను కూడా ఆవేదన అనుభవించా

**గతం గుర్తుచేసుకున్న భారత స్ప్రింటర్ ద్యుతి చంద్**



ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్లో లింగవివాదంపై భారత స్టార్ స్ప్రింటర్ ద్యుతి చంద్ స్పందించారు. తాను కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. ఒలంపిక్స్లో మహిళల బాక్సింగ్ 66 కేజీల ప్రిక్వార్టర్స్లో ఏంజెలా కెరాని (ఇటలీ), ఇమానె ఖెలిఫ్ (అల్జీరియా) మధ్య జరిగిన బౌట్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఖెలిఫ్లో ఎక్స్వై క్రొమోజోమ్స్, టెస్టోస్టిరాన్లు పురుషుల స్థాయిలో ఉన్నాయని గతంలో డీఎన్ఏ పరీక్షల్లో తేలింది. అదే సమయంలో బౌట్లో ఖెలిఫ్ పంచ్ ఒకటి ఏంజెలా ముఖంపై బలంగా తాకింది. రక్తం కూడా వచ్చింది.

దాంతో ఏంజెలా తనంతట తాను బౌట్ నుంచి వైదొలిగింది. ఈ క్రమంలో ఖెలిఫ్ వ్యవహారంపై ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. తాజాగా ద్యుతి మాట్లాడారు. ఆమె కూడా అల్జీరియా బాక్సర్ వలే విమర్శలు ఎదుర్కొంది. అధిక టెస్టోస్టిరాన్ స్థాయిలు ఉన్న వ్యక్తి పోటీ గురించి ఉన్న ఐఓసీ నిబంధనను గతంలో నేను సవాల్ చేశాను. హార్మోన్ స్థాయిలు అథ్లెట్ ప్రదర్శనను మెరుగుపర్చలేవని గుర్తించారు. ఆ వివాదం సమయంలో నేను ఎంతో వేదనకు గురయ్యాను. నా జెండర్కు సంబంధించిన ఎంతో వివాదాన్ని ఎదుర్కొన్నాను.

# ఇంత చెత్త రికార్డు లేదేమో?

**● తొలి వన్డే 9840 రోజులుగా సిరీస్ నెగ్గని లంక ● ద్వితీయ శ్రేణి జట్టు జింబాబ్వే టూర్‌కు వెళ్లి 5 టి20లు ఆడింది**

వన్డే ప్రపంచ కప్ ముగిసింది.. టి20 ప్రపంచ కప్ కూడా అయిపోయింది.. మిగిలింది టెస్టు చాంపియన్ షిప్. దీనికి వచ్చే ఏడాది ఫైనల్ జరగనుంది. ఇక చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ వంటి ప్రధాన టోర్నీలు మిగిలాయి. అంటే దాదాపు మూడేళ్లు ప్రపంచ కప్ లు లేవన్నమాటే. గత ఏడాది భారత్ ఏకైక వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్ లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. టోర్నీ ఆసాంతం అజేయంగా నిలిచిన రోహిత్ శర్మ టీమ్ ఫైనల్లో కంగారూల చేతిలో బోల్తాకొట్టింది. కానీ, ఆ పరాజయం నుంచి తొందరగానే తేరుకుని జూన్-జూలై లో జరిగిన టి20 ప్రపంచ కప్ ను ముద్దాడింది. ఆ తర్వాత ద్వితీయ శ్రేణి జట్టు జింబాబ్వే టూర్ కు వెళ్లి 5 టి20లు ఆడింది. ప్రపంచ కప్ తర్వాత ఐపీఎల్ నిరుడు నవంబరు 19న వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత భారత్ అదే ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ఆడింది. అనంతరం ఇంగ్లండ్ తో ఐదు టెస్టుల సిరీస్ లో తలపడింది. ఆపై రెండున్నర నెలలు ఐపీఎల్ ఆడింది. ఆ వెంటనే టి 20 ప్రపంచ కప్ నకు వెళ్లింది. ఈ మొత్తం క్రమాన్ని గమనిస్తే భారత్ చివరిగా వన్డే ఆడింది ప్రపంచ కప్ ఫైనల్లోనే. మళ్లీ శుక్రవారం శ్రీలంకతో వన్డే ఆడుతోంది. అంటే.. దాదావు ఎనిమిదిన్నర నెలల తర్వాత అన్నమాట. బహుశా మరే జట్టు కూడా ఇంత సుదీర్ఘ విరామంతో వన్డేలు ఆడి ఉండదు. అందులోనూ భారత్ వంటి టాప్ జట్టు ఇంత కాలం 50 ఓవర్ల ఫార్మాట్ కు దూరంగా ఉందంటే ఆశ్చర్యమే. దాదావు 10 వేల రోజులైంది.. సిరీస్ గెలిచి ప్రస్తుతం శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్ లో భారత్ పాల్గొంటోంది. చెప్పుకోదగ్గ విషయం ఏమంటే భారత్ పై లంక వన్డే సిరీస్ నెగ్గి ఇప్పటికి 9,840 రోజులు. వన్డే ప్రపంచ కప్ మాజీ చాంపియన్ అయిన లంక.. 1996-2002 మధ్య భారత్ ను వణికించింది. ఈ క్రమంలోనే 1997 ఆగస్టులో 3-0తో భారత్ ను స్వీప్ చేసింది.

cinema@suryaa.com

విజయవాడ
శనివారం
3 ఆగస్ట్ 2024



# సూర్య సినిమా

## 'ది ఇండియా హౌస్' షూటింగ్‌లో జాయిన్ అయిన అనుపమ్ ఖేర్




ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2, టైగర్ నాగేశ్వరరావు వంటి ప్రశంసలు పొందిన చిత్రాలతో సహా, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మించిన ప్రముఖ ప్రాజెక్టులలో టైమ్‌లెస్ టైటాన్ అనుపమ్ ఖేర్ కొలాబరేట్ అయ్యారు. ఈ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ ని కొనసాగిస్తూ, అనుపమ్ ఖేర్, అభిషేక్ అగర్వాల్ లేటెస్ట్ ప్రొడక్షన్ 'ది ఇండియా హౌస్'లో ముఖ్యమైన పాత్రను పోషించబోతున్నారు. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా, రామ్ వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, విక్రమ్ రెడ్డి వి. మెగా పిక్చర్స్ ప్రొడక్షన్ పార్ట్నర్స్. ది ఇండియా హౌస్ ప్రొడక్షన్ ఇటీవలే హంపి హిస్టారికల్ బ్యాక్ డ్రాప్లో అఫీషియల్ గా ప్రారంభమైంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీలో ప్రఖ్యాత నటుడు అనుపమ్ ఖేర్ స్టార్ కాస్ట్ లో చేరారు. అనుపమ్ ఖేర్ సెట్‌లోకి ఎంటరవ్వడం టీంకు న్యూ డైనమిక్ ఎనర్జీని తీసుకువచ్చింది. ఆయన ప్రాజెక్ట్‌లోకి రావడం క్రియేటివ్ స్పిరిట్, ప్రొడక్షన్ మూమెంటమ్‌కి దోహదపడుతోంది. మేకర్స్ విడుదల చేసిన వీడియో అభిషేక్ అగర్వాల్, అనుపమ్ ఖేర్ మధ్య పరస్పర అభిమానాన్ని చూపిస్తుంది.

## విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో కొత్తచిత్రం

అభిమానులు రౌడీ అని అభిమానంతో పిలుచుకొనే విజయ్ దేవరకొండ, తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో స్టార్‌గా ఎదగడమే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు. విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టి ఉంటుంది. అలాంటి విజయ్, 'మళ్ళీరావా', 'జెర్సీ' చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు, జాతీయ అవార్డు విజేత గౌతమ్ తిన్ననూరితో చేతులు కలిపారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంతో అందరినీ థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'విజయ్ దేవర కొండ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో 'విజయ్‌దేవరకొండ12' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ చిత్రాన్ని అద్భుతంగా మలుస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో, అవిశ్రాంతంగా పని చేస్తోంది చిత్ర బృందం. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లో జరిగింది. ఇప్పటిదాకా 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ క్రమంలో చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 2025, మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.



## జాన్వీతో ఎన్టీఆర్ రొమాంటిక్ లుక్



యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'దేవర'. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషనల్ లో రెండు భాగాలుగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ ఇది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫస్ట్ పార్ట్‌ని వచ్చే నెలాఖరున ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే విడుదలకు యాభై రోజుల సమయం మాత్రమే ఉన్నా, ఇంకా ప్రమోషన్స్ స్పీడ్ పెంచకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో వారిని ఉత్సాహ పరిచే ఓ క్రేజీ అప్డేట్ వచ్చేసింది. 'దేవర 1' సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్‌కు అనూహ్య రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'ఫియర్' సాంగ్ లిరికల్ వీడియో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ క్రమంలో సెకండ్ సింగిల్ ను రిలీజ్ చెయ్యడానికి మేకర్స్ రెడీ అయిపోయారు. ఆగస్టు 5వ తేదీన రెండో పాటను విడుదల చేయబోతున్నట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, జాన్వీ కపూర్ లకు సంబంధించిన ఓ బ్యూటిఫుల్ పోస్టర్ ను సోషల్ మీడియాలో షేర్ చేసారు. సిజ్లింగ్ జోడీకా లవ్ ధమాకా రాబోతోందని పేర్కొన్నారు. లెస్ బాడీకాన్ లుక్ 'దేవర' నుంచి ఈసారి ఓ రొమాంటిక్ మెలోడీ సాంగ్ వస్తోందని పోస్టర్ ని బట్టి అర్థమవుతోంది. ఫారెస్ట్ బ్యాగ్రౌండ్ లో తారక్, జాన్వీలు ఒకరినొకరు చూసుకుంటూ రొమాంటిక్ ఫోజ్ ఇచ్చారు.

## ఆగష్టు 9న "తుఫాన్"



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తుఫాన్". ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమా శ్రీ సిరి సాయి సినిమాస్ ద్వారా ఆగస్టు 9న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన స్నీక్ పీక్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఆడియన్స్‌కు కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది "తుఫాన్" మూవీ.

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న "డార్లింగ్" డైలాగ్



గ్లామర్ తో పాటు పర్ ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్‌తో పాటు మంచి పర్ ఫార్మర్ అనే పేరు తెచ్చు కుంది. లేటేస్ట్ మూవీ "డార్లింగ్" లోనూ నభా నటేష్ నటన హైలైట్ అయ్యింది. ఈ సిని మాలో ఆమె స్ప్లిట్ పర్సనాలటీ ఉన్న ఆనంది క్యారెక్టర్ లో తన పర్ ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టు కుంది. "డా ర్లింగ్" సినిమాలో నభా న టేష్ చెప్పిన డైలాగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎంతోమంది ఇన్ఫ్లుయెన్సర్స్ నభా డైలాగ్‌తో రీల్స్ చేస్తు న్నారు. నభానటేష్ తన మొదటి సినిమా నన్ను దోచుకుందువటే నుంచే ఇలాం టి మంచి నటిగా పేరు తెచ్చుకుంది. అందంతో పాటు ఆకట్టుకునే పర్ ఫార్మెన్స్ చేయగల నాయికగా గుర్తింపు దక్కించు కుంది. కెరీర్‌లో చిన్న గ్యాప్ తర్వాత టాలీవుడ్‌లో మళ్లీ వరుస క్రేజీ ప్రాజెక్ట్స్‌తో సందడి చేస్తోంది నభా నటేష్. ఆమె ఖాతాలో నిఖిల్ సరసన నటిస్తున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ "స్వయంభు" ఉంది.

## 'సరిపోదా శనివారం' నుంచి నాని పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్‌గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ నాని పవర్ ప్యాక్డ్ లుక్‌లో ఆదరగొట్టారు. రగ్గడ్‌లో లుక్‌లో చేతిలో వెపన్ పట్టుకుని పవర్ ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించారు. మూవీలో హైఆక్టేవ్ యాక్షన్ వుండబోతోం దని ఈ పోస్టర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్తాన్ని డివివి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్‌కు కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్ట్ 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.





## 'సర్దార్ 2' లో మాళవిక మోహన్



హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటివలే సర్దార్2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో బ్యూటీఫుల్ అండ్ ట్యాలెంటెడ్ మాళవిక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కుతోంది.

ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంక టేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద' ట్రైలర్



జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రధారులుగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద'. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్‌టైన్‌మెంట్, జె.ఎ.ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. 'వేద' అనే అమ్మాయి జీవితాన్ని తెలియజేసే చిత్రమే ఇది. న్యాయం కోసం ఆమె చేసే పోరాటాన్ని చూపించే సినిమా ఇది. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పే ధృఢమైన మనస్తత్వాన్ని, ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని ఈ కథ ద్వారా తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయాణంలో వేదకు తోడుగా, రక్షణ కవచంగా ఓ మాజీ సైనికుడు నిలబడ్డాడు. అతని అండతో ఆమె ఎంత వరకు పోరాడిందో తెలియజెప్పే కథాంశమే ఈ మూవీ. 'వేద' ట్రైలర్ చూస్తుంటే రొమాలు నిక్కబొడిచేంత యాక్షన్ సన్నివేశాలున్నాయని అర్థమవు తుంది. సినిమాలో హై యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. న్యాయం కోసం ప్రమాదకరమైన మార్గంలోకి వేద అనే అమ్మాయి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు ఆమెకు ఎదురయ్యే సవాళ్లను సినిమా మనకు ఆవిష్కరించే ప్రయత్నం చేస్తుంది. బాలీవుడ్ స్టార్ జాన్ అబ్రహం పేరు వినగానే మనకు ఆయన పోషించిన అద్భుతమైన యాక్షన్ పాత్రలు గుర్తుకు వస్తాయి. ఈ చిత్రంతో మరోసారి ఆయన తనదైన పంథాలో మెప్పించారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. "వేద' లాంటి సినిమాలో భాగం కావటం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తోంది. మంచి వైపు నిలబడాలని, పోరా టం చేయాలనే అందరినీ ప్రేరేపించే కథాంశంతో సినిమా తెరకెక్కింది ' అన్నారు జాన్ అబ్రహం.

## తరుణ్ భాస్కర్, వంశీరెడ్డి దొండపాటికాంబినేషన్‌లో రెగ్యులర్ షూటింగ్



యారో సినిమాస్, డోలాముఖి సబ్‌ల్టాన్ ఫిల్మ్స్ తమ లేటెస్ట్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాయి. ఇది రెండు నిర్మాణ సంస్థలకు సెకండ్ ప్రొడక్షన్ వెంచర్. వెరీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో చేస్తున్న ఈ కంప్లీట్ ఎంటర్ టైనర్ తో వంశీరెడ్డి దొండపాటిని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రముఖ రైటర్, డైరెక్టర్ వేణు ఊడుగుల అడిషినల్ కంట్రిబ్యూషన్ తో బూసం జగన్ మోహన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంటర్ టైన్మెంట్, ఎమోషనల్ డెప్త్ తో కూడిన అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యానర్స్‌పై రెండో ప్రొడక్షన్‌గా ఈ చిత్రం కథాపరంగా, ప్రొడక్షన్ క్యాలిటీలో న్యూ స్టాండర్డ్స్ ని సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. శ్రీనివాస్ గౌడ్ అనే పాత్రను అతని భార్య శ్రీలత నుంచి విడాకులు తీసుకున్నట్లు సూచించే స్టాంప్ పేపర్‌తో యూనిక్ స్టయిల్‌లో అనౌన్స్మెంట్ చేశారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. కొత్త టాలెంట్‌ని డిస్కవర్ చేయడానికి నటీనటుల కోసం టీమ్ ఓపెన్ కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేసిందిఈ సినిమా టెక్నికల్ టీం, ఇతర వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044